వేడుకగా శ్రీవారి రథోత్సవం.. తరలివచ్చిన భక్తజనం



రథంపై పథగామి..

అశ్వ వాహనంపై కల్కి అవతారంలో విహరిస్తూ..



అశ్వంపై విశ్వాంతర్యామి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం స్వామివారికి ఉదయం రథోత్సవం, రాత్రి అశ్వ వాహన సేవ వేడుకగా నిర్వహించారు. ఉదయం 7.00 నుంచి 8.50 గంటల వరకు రథోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని రథాన్ని లాగారు.

కల్కి అవతారంలో కరుణించి.. రాత్రి స్వామి అశ్వవాహనంపై కల్కి అవతారంలో ఊరేగారు. అశ్వ వాహనాధిరూఢుడై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలి దోషాలకు దూరంగా ఉండాలని ప్రబోధించారు.



చక్రస్నానానికి సర్వం సిద్ధం..

శ్రీవారి చక్రస్నానం శనివారం ఉదయం 6-9 గంటల మధ్య జరగనుంది. రాత్రి 7-9 గంటల మధ్య నిర్వహించే ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి.



భక్తిశ్రద్ధలతో సేవలందించాలి

తిరుమల, న్యూస్‌టుడే: రోజూ గరుడ సేవగా భావించి అత్యంత భక్తిశ్రద్ధలతో విధులు నిర్వర్తించాలని తితిదే ఈవో జె.శ్యామలరావు దిశానిర్దేశం చేశారు. శనివారం జరిగే చక్రస్నానం ఏర్పాట్లపై అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఈవో స్థానిక బ్రహ్మోత్సవం సెల్‌లో శుక్రవారం సమీక్షించారు. పుష్కరిణిలో ప్రతి 20 మీటర్ల దూరానికి ఒక ఈతగాడిని, ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితో పాటు 40 లైఫ్ జాకెట్లు ఏర్పాటు చేసినట్లు సీవీఎస్‌వో శ్రీధర్ తెలిపారు.

సర్వదర్శనానికి 15 గంటలు

తిరుమల: శ్రీవారి సర్వదర్శనానికి ఎస్ఎస్‌డీ టోకెన్లు లేకుండా శుక్రవారం సాయంత్రానికి క్యూలైన్లలో వచ్చిన భక్తులు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2లోని కంపార్ట్‌మెంట్లు, నారాయణ గిరి షెడ్లలో వేచి ఉన్నారు. వీరికి దాదాపు 15 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుందని తితిదే తెలిపింది. రూ.300 టికెట్లు కలిగిన వారికి మూడు గంటల సమయం పడుతోంది. గురువారం శ్రీవారిని 60,775 మంది దర్శించుకున్నారు. రూ.3.88 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

పల్లెల్లో అభివృద్ధి పండుగ

రూపురేఖలు మార్చేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు



రేణిగుంట రాజేశ్వరినగర్‌లో అధ్వానంగా కాలువ

ఈనాడు డిజిటల్, తిరుపతి: గడిచిన ఐదేళ్లకాలంలో గ్రామ సీమలన్నీ ఎడారిని తలపించాయి. కనీస అవసరాలకు నోచుకోక, గెలిచిన సర్పంచులు అభివృద్ధి చేయలేక, నిధుల కొరతతో విలవిల్లాడాయి. పదిహేనో ఆర్థిక సంఘం నిధులను కూడా విద్యుత్తు బిల్లుల సాకుతో పక్కదారి పట్టించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామాలను సాకారం చేసుకునేందుకు నడుం బిగించింది. అందులో భాగంగానే ఈ నెల 14 నుంచి 20 వరకు 'పల్లె పండుగ' పేరుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనుంది.

ఉపాధి హామీ నిధులతో చేపట్టే పనుల వివరాలు..

పని	వ్యయం(రూ.)
సీసీ రహదారులు	39 కోట్లు
డ్రైనేజీ కాలువలు	28 కోట్లు
పశువుల షెడ్లు	12 కోట్లు
మొత్తం	**79 కోట్లు**

రూ.79 కోట్ల వ్యయంతో..

జిల్లా వ్యాప్తంగా ఉన్న 745 గ్రామ పంచాయతీల్లో నేటికి కనీస సౌకర్యాలు కరవయ్యాయి. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో కనీస అవసరాలైన రోడ్లు, మురుగు కాలువలు, తాగునీరు వంటి సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించనున్నారు. అందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా సీసీ రహదారులు, డ్రైనేజీ కాలువలు, పశువుల షెడ్ల నిర్మాణం కోసం రూ.79 కోట్ల వ్యయం కానుందని అంచనా వేశారు. అందుకోసం ప్రణాళికలు కూడా సిద్ధం చేశారు. ఈ నిధులతో జిల్లా వ్యాప్తంగా 100 కిమీల మేర సీసీ రహదారులు, 35 కిమీ మేర డ్రేనేజీ పనులు పూర్తిచేయనున్నారు.

తిరుమలలో వర్షం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ శుక్రవారం సాయంత్రం తిరుమలలో ఓ మోస్తరు వర్షం కురిసింది. దాదాపు గంటపాటు ఎడతెరపి లేకుండా కురవడంతో శ్రీవారి ఆలయం నుంచి బయటకు వచ్చిన భక్తులు, అఖిలాండం వద్ద భక్తులు ఇబ్బంది పడ్డారు. వర్షంలో తడిసి కొందరు ముద్దయ్యారు. ఆలయ మాడవీధులు, తిరుమల వీధుల్లో వర్షపు నీరు ప్రవహించింది. వర్షం తగ్గడంతో శ్రీవారి రాత్రి వాహన సేవకు వచ్చిన భక్తుల ఇబ్బందులు తొలిగాయి.

ఆలయం వద్ద కురుస్తున్న వర్షం





బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద వేచి ఉన్న భక్తులు

అధిక ఛార్జీలపై రవాణా శాఖ కొరడా

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నిర్ణయించిన ప్రయాణ ఛార్జీలు కాకుండా అదనంగా వసూలు చేసే ప్రైవేటు బస్సుపై రవాణా శాఖ కొరడా ఝుళిపింది. గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రైవేటు బస్సులను తనిఖీ చేశారు. బ్రీత్ అనలైజర్ల ద్వారా డ్రైవర్లకు శ్వాస పరీక్షలు నిర్వహించారు. దసరా సెలవుల సందర్భంగా వాహన రద్దీ, రహదారి భద్రత, అధిక ఛార్జీల వసూళ్లపై తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్, బెంగళూరు నుంచి జిల్లా మీదుగా వెళ్లే ప్రైవేటు బస్సులను పరిశీలించారు. మోటారు వాహన ఇన్‌స్పెక్టర్లు దామోదర్ నాయుడు, పి.చంద్రశేఖర్, స్వర్ణలత, ఆంజనేయ ప్రసాద్ తమ సిబ్బందితో సోదాలు నిర్వహించారు. ఆల్ ఇండియా పర్మిట్, త్రైమాసిక పన్ను చెల్లించని ఆరెంజ్ ట్రావెల్ బస్సును సీజ్ చేశారు. అప్పటికప్పుడు మరో వాహనంలో ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చారు. మోటారు వాహన చట్టం అమలు, అధిక ఛార్జీలు వసూలు చేసిన మరో పది ప్రైవేటు బస్సులకు జరిమానా విధించారు. పన్నులు, జరిమానా రూపంలో సుమారు రూ.6 లక్షలు వసూలు చేశారు.



ప్రైవేటు బస్సు అనుమతులను పరిశీలిస్తున్న ఎంవీఐలు



● **ఎల్ఎల్బీ పరీక్ష ఫలితాల విడుదల.. తిరుపతి(బైరాగిపట్టెడ):** ఎస్వీ యూనివర్సిటీ పరిధిలో జూన్లో నిర్వహించిన మూడు, ఐదు(సీబీఎస్) సంవత్సరాల ఎల్ఎల్బీ, మొదటి సెమిస్టర్ ఫలితాలను శుక్రవారం విడుదలైనట్లు పరీక్షల నియంత్రణ అధికారి దామ్లా నాయక్ తెలిపారు.









దేశభక్తి నింపేలా.. క్రమశిక్షణ నేర్పేలా

● తిరుపతిలో ఎన్సీసీ ట్రెక్కింగ్ శిబిరం

● శిక్షణకు ఆరు రాష్ట్రాల కేడెట్లు

ఈనాడు డిజిటల్, తిరుపతి: చిన్నతనంలోనే చదువుతోపాటు దేశభక్తి, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణను విద్యార్థులకు అలవాటు చేస్తోంది నేషనల్ కేడెట్ కార్ప్స్(ఎన్సీసీ). ఎన్సీసీ చేసిన విద్యార్థులకు డిఫెన్స్ రంగంలో అవకాశాలు అనేకం ఉన్నాయి. ప్రస్తుతం 35వ(ఆంధ్ర) బెటాలియన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6 నుంచి 13 వరకు తిరుపతిలో ట్రెక్కింగ్ క్యాంప్ నిర్వహిస్తున్నారు.

■ ఇప్పటివరకు తిరుమలకు 20 కి.మీ, జూ పార్కులో 8 కి.మీ, నగరవనంలో 10 కి.మీల దూరం ట్రెక్కింగ్ నిర్వహించారు. సైన్స్ సెంటర్ సందర్శించారు. వాలీబాల్, ఖోఖో, బాస్కెట్ బాల్ వంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.



శిక్షణలో కేడెట్లు

506 మంది హాజరు

తమిళనాడు, అండమాన్ నికోబార్, కేరళ, ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, గోవా రాష్ట్రాల నుంచి 506 మంది కేడెట్లు హాజరయ్యారు. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులను జూనియర్ డివిజన్(జేడీ), కళాశాల విద్యార్థులను సీనియర్ డివిజన్(ఎస్డీ)గా విభజించి శిక్షణ ఇస్తున్నారు. అసోసియేట్ ఎన్సీసీ అధికారులు(ఏఎన్ఓ) 15 మంది, శాశ్వత శిక్షకులు 20 మంది, ఇండియన్ ఆర్మీ అధికారులు ఇద్దరు ఈ శిక్షణ ఇస్తున్నారు.

చాలా విషయాలు నేర్చుకున్నా



అనేక విషయాలు ఈ ట్రెక్కింగ్ క్యాంప్లో నేర్చుకున్నా. ప్రధానంగా క్రమశిక్షణ నేర్చుకున్నాను. ఇది నా రెండో క్యాంప్, తిరుపతిలో మాత్రం మొదటిసారి ట్రెక్కింగ్ చేశాను. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇక్కడున్న అధికారులు చూసుకున్నారు.

– సుహాన్ రాజ్, హైదరాబాద్, పదో తరగతి

ఆర్మీలో చేరాలని



నేను ఎనిమిదో తరగతిలో ఎన్సీసీలో చేరా. ఆర్మీలో చేరాలనే లక్ష్యంతో ఇందులోకి వచ్చాను. ఇక్కడ ట్రెక్కింగ్ చేస్తున్న తరుణంలో కొద్దిగా కష్టంగా ఉన్నా పట్టుదలతో పూర్తి చేశా. తిరుపతిలో చాలా ప్రాంతాలను ఈ శిక్షణలో చూడగలిగా.

– సాయి, కాకినాడ, తొమ్మిదో తరగతి

వాయుసేనలో చేరాలని



సాధారణ పౌరుల కంటే ఎన్సీసీలో కాస్తంత దేశభక్తి, క్రమశిక్షణ ఎక్కువగా ఉంటుంది. వాయుసేనలో చేరాలనే ఆశయం కూడా ఉండటంతో ఇందులో చేరా. ఏడాదికోసారి నిర్వహించే క్యాంపులకు వెళ్లాను కానీ ఈ స్థాయి క్యాంప్నకు రావడం ఇదే మొదటిసారి.

– అభిషేక్, గుంటూరు, ఇంటర్

మంచి అవకాశం



ఎన్సీసీలో చేరడమనేది గొప్ప అవకాశం. ఈ శిక్షణ వృత్తిపరంగా కాకుండా దేశభక్తి, క్రమశిక్షణ ఏర్పడటంలో తోడ్పడుతుంది. దేశ సేవ చేసేందుకు ఎంతో ఉపయోగపడుతుంది. తిరుపతిలో నిర్వహిస్తున్న క్యాంప్ అద్భుతంగా సాగుతోంది.

– మేజర్ లోగనాథన్, అధికారి, (35వ ఆంధ్రా బెటాలియన్)

శ్రీవారిని స్మరిస్తూ.. భక్తుల సేవలో తరిస్తూ

తిరుమల: అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ వేంకటేశ్వరస్వామివారికి తన సంకీర్తనలతో అభిషేకించిన తాళ్లపాక అన్నమాచార్యులు ఎన్నో కీర్తనలు రచించి స్వామివారి సన్నిధికి చేరుకున్నారు. అన్నమాచార్య వంశీయుల కుటుంబంలో పుట్టినవారు ఇప్పటికీ స్వామివారికి రోజూ సంకీర్తన కైంకర్యం కొనసాగిస్తున్నారు. ఇదే కాకుండా తరతరాలుగా సామాన్యులకు అన్నప్రసాదాలు, పానీయాలను అందిస్తూ వస్తున్నారు. అలా అన్నమాచార్య కుటుంబం శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల సేవలోనూ పునీతులవుతోంది. వాహన సేవలకు వచ్చే భక్తులకు, కళాకారులకు, ఉద్యోగులకు అవసరమైన మజ్జిగ, పానకం, బాదం పాలను అందిస్తున్నారు. ఏ టైప్ క్వార్టర్స్ వెనుక భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేస్తున్నారు. మొదట అన్నమాచార్యుల కుటుంబంలోని వంశస్థుడైన చిన్న తిరుమలాచార్యులు ఈ సేవలను ప్రారంభించారు. వితరణ సేవ కొంతకాలం ఆగినా.. తాళ్లపాక అనంతాచార్యులు తిరిగి ప్రారంభించారు. అప్పటి నుంచి నిరంతరాయంగా సాగిస్తున్నారు.



వాహన సేవలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న తాళ్లపాక హరినారాయణాచార్యులు

12వ తరం వారసులుగా కొనసాగిస్తున్నాం: తాళ్లపాక హరినారాయణాచార్యులు

మా ముత్తాత అన్నమాచార్యులు సంకీర్తనలతో స్వామివారి వైభవాన్ని విశ్వవ్యాప్తం చేశారు. అదే స్ఫూర్తితో మా ముత్తాతలు స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు దాహార్తి తీరుస్తూ, వారికి అన్నప్రసాదాలు అందిస్తూ తమ జీవితాన్ని స్వామివారికి, ఇటు భక్తుల సేవకు కేటాయించారు. అన్నమాచార్యుల వంశంలోని 12 తరం వారుగా మేము ఈ వితరణను కొనసాగిస్తున్నాం. నాతోపాటు తాళ్లపాక నాగభూషణాచార్యులు, తాళ్లపాక రాఘవ అన్నమాచార్యులం వితరణ చేస్తున్నారు.



మాట్లాడుతున్న రచయిత సాకం నాగరాజ తదితరులు

విజ్ఞాన సమాజ స్థాపనకు కృషి

తిరుపతి(భవానీనగర్), న్యూస్టుడే: విజ్ఞాన సమాజ స్థాపనకే జిల్లా రచయితల సంఘం నిరంతరం కృషి చేస్తోందని.. ఆ దిశగా స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సంఘం అధ్యక్షుడు సాకం నాగరాజ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్క్లబ్లో విలేకర్ల ఆయన మాట్లాడారు. ఇటీవల జిల్లా రచయితల సంఘం వ్యవస్థాపక కార్యవర్గాన్ని నిర్వహించామన్నారు. సంఘంలోని కవులు, రచయితలు డిసెంబర్ 20వ తేదీలోపు సభ్యత్వ రుసుము చెల్లించాలని కోరారు. గౌరవాధ్యక్షులు దామోదర్ నాయుడు, కార్యదర్శి గంగాధర్ ప్రసాద్, కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి అంకమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాహనంపై ఐదుగురు.. ప్రమాదాన్ని గుర్తెరగరు

భాకరాపేట నుంచి పీలేరు వైపు ఒకే ద్విచక్ర వాహనంపై ఇద్దరు మహిళలు, ముగ్గురు యువకులు ప్రమాదకరంగా ప్రయాణిస్తూ శుక్రవారం కనిపించారు. ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. ప్రభుత్వాలు, అధికారులు హెచ్చరిస్తున్నా.. ఎన్ని జాగ్రత్తలు చెబుతున్నా వాహనదారులు పెడచెవిన పెడుతున్నారు.



– న్యూస్టుడే, భాకరాపేట



వెంకాబ్ కోళ్ల ధరలు	
బ్రాయిలర్ (రైతు ధర)	126
రిటైల్	148
లేయర్	115
బ్రాయిలర్స్	215
బ్రాయిలర్స్ స్కిన్ లెస్	244
లేయర్ మాంసం	195



పుస్తక రచయిత డాక్టర్ మోపూరి సన్మానిస్తున్న రచయితలు

మట్టికీ, మనిషికీ బంధం చెరిగిపోదు

తిరుపతి(జీవకోన), బైరాగిపట్టెడ, న్యూస్టుడే: మట్టికీ.. మనిషికీ బంధం ఎన్నటికీ చెరిగిపోదని రచయిత, కవి డాక్టర్ త్యాగరాజు మోపూరి అన్నారు. తిరుపతి నగర పరిధి కరకంబాడి మార్గంలోని ఎస్వీ కాలనీలోని కృష్ణమూర్తి ప్రాంగణంలో శుక్రవారం జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో మోపూరి కవితా సంపుటి 'మట్టి.. చెట్టు.. మనిషి' పుస్తకాన్ని ఆవిష్కరించారు. మోపూరిని రచయితల సంఘం ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. రచయితలు పల్లిపట్టు నాగరాజు, తిరువాయిపాటి రాజగోపాల్, డాక్టర్ మస్తాన్, గంగాధర్ప్రసాద్, సాకం నాగరాజు, వాకా ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, ఎమిలేటి కిట్టన్న, టి.చిట్టిబాబు, టి.రాజేంద్రప్రసాద్, జయరామప్రసాద్ పాల్గొన్నారు.

భారీగా ఎర్రచందనం స్వాధీనం

తిరుపతి(మంగళం): ప్రత్యేక టాస్క్ఫోర్స్ బలగాలు నెల్లూరు జిల్లా పరిధిలో నిర్వహించిన దాడుల్లో భారీగా ఎర్రచందనం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ, టాస్క్ఫోర్స్ ఇన్ఛార్జి సుబ్బరాయుడు తెలిపారు. తిరుపతి కపిలతీర్థంలోని ఏపీ టాస్క్ఫోర్స్ కార్యాలయంలో శుక్రవారం టాస్క్ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్తో కలిసి ఆయన వివరాలు వెల్లడించారు. నెల్లూరు జిల్లా సోమశిల-అనంతసాగరం మార్గంలో రెండు కార్లలో ఎర్రచందనం దుంగలతో వస్తున్న ఐదుగురు స్మగ్లర్లను అరెస్ట్ చేసి, వారి నుంచి 95 ఎర్రచందనం దుంగలు, రెండు కార్లను బలగాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులు తమిళనాడు, పుదుచ్చేరికి చెందిన వారని ఎస్పీ తెలిపారు.



తిరుపతి

• తిరుపతి • చంద్రగిరి

విజయదశమి సందర్భంగా పటిష్ఠ బందోబస్తు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: దేవి నవరాత్రి ఉత్సవాలు, దసరా వేడుకల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. అమ్మవారి ఉత్సవాలు జరిగే దేవాలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

దాండియా సందడి

తిరుపతి(బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: నగరంలోని జై అంబే సేవా మండలి ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రాజస్థానీలు నవరాత్రి ఉత్సవాల ప్రారంభం నుంచి దుర్గామాత ప్రతిష్ఠాపన చేసి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత 16 ఏళ్లుగా ఈ ఉత్సవాలు నిర్వహిస్తూ వస్తున్నారు. శుక్రవారం స్థానిక ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఉత్సవాల్లో భాగంగా పెద్దఎత్తున రాజస్థానీలు చిన్నాపెద్ద తేడా లేకుండా దాండియా, కోలాటాలు ఆడారు. శనివారం నాటి విజయదశమితో ఈ వేడుకలు ముగియనున్నట్లు నిర్వాహకులు పర్వీన్ కుమార్ జైన్, సంపత్ రాజ్ సోని, ప్రకాష్ సింగ్, అర్జున్ రాజ్ పురోహిత్, రోషన్ తెలిపారు. నృత్య పోటీల్లో పలువురికి బహుమతులు అందజేయనున్నారు.



దాండియా, కోలాటం ఆడుతున్న సేవా మండలి సభ్యులు

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: నగరం పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రాలు, విద్యుత్ లైన్లలో నిర్వహణ మరమ్మతుల కారణంగా మంగళం పరిధిలోని పలు కాలనీల్లో శనివారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ చంద్రశేఖర్ రావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మంగళం, శెట్టిపల్లి, పీడీ నగర్, చెన్నయ్యగుంట, వెంకటరెడ్డి కాలనీ, ఏస్‌బీఐ కాలనీ, రెడ్డిఅండ్‌రెడ్డి కాలనీ, దొడ్డాపురం వీధి పరిసర ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయనున్నారు.

బాలికా దినోత్సవం.. బైరాగిపట్టెడ: బాలికా దినోత్సవాన్ని స్థానిక బాలికల సంరక్షణ కేంద్రంలో నిర్వహించారు. జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ, సాధికారత అధికారిణి జయలక్ష్మి పాల్గొన్నారు.

శ్వేతవర్ణం.. మహిషాసుర సంహారం



దేవీ నవరాత్రి వార్షిక ఉత్సవాల్లో భాగంగా మహిషాసుర సంహార ఉత్సవం అద్భుతంగా రమణీయంగా సాగింది. ఈ విశేషోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి జ్ఞానాంబిక షష్ఠి నెమిది చేతులతో వివిధ ఆయుధాలతో మహిషాసురున్ని సంహరించింది. ఈ విశేషోత్సవం సందర్భంగా శ్వేతవర్ణంతో అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆలయంలోని అలంకార మండపం నుంచి బాలజ్ఞానాంబిక ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు.

– న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి



బేబీ కిట్లు అందజేస్తున్న దృశ్యం

బేబీ కిట్ల పంపిణీ

తిరుపతి(వైద్యవిభాగం): తిరుపతి ప్రసూతి ప్రభుత్వ ఆస్పత్రిలో గురు, శుక్రవారం పుట్టిన ఆడబిడ్డలకు బేబీ కిట్లు అందజేశారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శివశంకర్, పీడీ జయలక్ష్మి మాట్లాడుతూ.. ఆడ పిల్లలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విత్తన శఠగోపం.. అన్నదాతల విలాపం

వ్యాపారుల కాసుల పాపం.. రైతులకు శాపం

నారాయణవనం, వరదయ్యపాలెం, న్యూస్‌టుడే: మట్టిని నమ్ముకుని ఆరుగాలం శ్రమించే అన్నదాతకు ప్రతిసారీ ఏదో ఒకరూపంలో దురదృష్టం వెంటాడుతూనే ఉంది. సత్యవేడు నియోజకవర్గంలో వందలాది మంది రైతులు నాసిరకం విత్తనాలతో వరినార్లు వేసి తీవ్రంగా నష్టపోయారు. అప్పులు చేసి వేసిన వరి విత్తనాలు మొలకెత్తక పోవడంతో తాము మోసపోయామని గ్రహించి మరోసారి విత్తనాలను వేసుకుని వరినార్లు వేశారు.



తొండంబట్టులో సక్రమంగా మొలవని వరినారు

కర్షకుల నుదుటిన '1271' నామాలు

ఈ మండలాల్లో అత్యధిక శాతం మంది రైతులు వరి సాగు చేస్తుండగా, సెప్టెంబరు మాసాంతం, అక్టోబరులో వరినార్లు వేస్తారు. ఈ దఫా సాగుకు తక్కువ వ్యయం అవుతుందనే ఆశతో 'ఎంటీయూ 1271' రకం వరి వంగడపు విత్తనాలను సాగు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో మండలంలోని తొండంబట్టు, నాగసందర్గం, అరుదూరు, పాందూరు, కురుంజలం, కసూరు, నెంబురు, కళత్తూరు, సీహెచ్ఎస్‌పేట, చిన్నవారిపాలెం, కంచరపాళెం తదితర గ్రామాల నుంచి వందలాది మంది రైతులు అప్పులు చేసి 1271 రకం విత్తనాలు కొనుగోలు చేశారు. సుమారు వెయ్యి ఎకరాలకు నార్లు పోశారు. ఎకరాకు ఒక బస్తా లేదా ఒకటిన్నర బస్తా చొప్పున విత్తనాలు వేయాల్సిన పరిస్థితిలలో ఒక్కో బస్తాను రూ.950లు నుంచి రూ.వెయ్యి చొప్పున కొనుగోలు చేశారు. వరినారుకు విత్తనాలు చల్లి వారం రోజులవుతున్నా, విత్తనాలు మొలకెత్తకపోగా, అక్కడక్కడ మొలకలు వచ్చాయి.

చేతులెత్తేసిన వ్యాపారులు

పలువురు రైతులు ఆగ్రహంతో విత్తనవ్యాపారులను(ఎరువుల దుకాణాల డీలర్లు) నిలదీయగా, మూడు బస్తాలకు ఒక బస్తా చొప్పున నగదు తిరిగి చెల్లించగా, మరికొందరికి సగానికి సగం మరో రకం విత్తనాలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. సరిపడా డబ్బు చెల్లించారు. మరికొందరు వ్యాపారులు తాము విత్తనాలను తయారు చేయనందున, తమ తప్పేమీ లేదని, వాటిని తయారుచేసే తమకు విక్రయించే విత్తన తయారీ సంస్థల తప్పుగాను తామేమీ చేయలేమని చేతులెత్తేయడంతో వారిని ప్రశ్నించలేని కొందరు రైతులు మళ్లీ అప్పు చేసి, బంగారు నగలు తాకట్టు పెట్టి మరోసారి విత్తనాలను చల్లుకున్నారు. దీనిపై పలువురు రైతులు వ్యవసాయాధికారులకు తెలిపి ఫిర్యాదు చేశారు.

వ్యాపారులను హెచ్చరించాం

రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు, వరినార్లు వేసిన పంటలను పరిశీలించాం. ఆయా విత్తనాల విక్రయ వ్యాపారులను హెచ్చరించడంతో బాధిత రైతులకు డబ్బు తిరిగి చెల్లించారు. మరోమారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకూడదని హెచ్చరించాం.

– ద్వారకనాథ్, వ్యవసాయాధికారి

వ్యాపారుల స్వార్థానికి నష్టపోయాం



అప్పులు చేసి 1271 రకం వరి విత్తనాలు కొనుగోలు చేసి నార్లు పోశాం. విత్తనాలు మొలకెత్తక పోవడంతో తీవ్రంగా నష్టపోయాం. ఇదేమిటని ప్రశ్నిస్తే మేమేం చేయలేం అంటూ వ్యాపారులు మాపై ఎదురుదాడి చేస్తున్నారు. వారి స్వార్థానికి మేం నష్టపోయాం.

– రవిరెడ్డి, మాజీ సర్పంచి, సీహెచ్ఎస్‌పల్లి

ఇంత మోసమా



నాణ్యత గల విత్తనాలను రైతులకు అందించకుండా, నాసిరకం విత్తనాలు అందించారు. వ్యాపారుల లాభానికి మమ్మల్ని మోసం చేస్తే ఎలా. అప్పులు చేసి కొన్నాం. మళ్లీ విత్తనాలకు అప్పు చేసి శ్రీకాళహస్తి నుంచి మరో రకం విత్తనాలను తెచ్చుకుని సాగు చేస్తున్నాం.


– చెంచుకృష్ణయ్య, సీహెచ్ఎస్‌పల్లి

'ప్రత్యేక హోదా సాధనలో రాష్ట్ర పాలకులు విఫలం'

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వం మారినా పాలకుల వ్యవహారం మారలేదని, ప్రత్యేక హోదా సాధనలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. శుక్రవారం గూడూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు వైఖరి మారాలని, కేంద్రం ఇచ్చే అరకొర నిధులతో రాష్ట్రాభివృద్ధి సాధ్యపడదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం పాలసీ కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ఇసుక ఉచితంగా అందిస్తామని ఇచ్చిన హామీని వంద రోజులు దాటినా ఎందుకు అమలు చేయలేదని విమర్శించారు. తిరుమల లడ్డు వివాదంలో దేవుడిపై రాజకీయాలు చేయడం తగదన్నారు. పవన్‌కల్యాణ్ చేగువేరా సిద్ధాంతాన్ని పక్కన పెట్టి సావర్కర్ సిద్ధాంతాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ



మహర్నవమి పురస్కరించుకుని ఆయుధ పూజ చేస్తున్న అర్చకులు

శాస్త్రోక్తంగా ఆయుధపూజ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దేవీ నవరాత్రి వార్షిక ఉత్సవాల సందర్భంగా ఆలయంలో మహర్నవమిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలోని కళ్యాణ మండపం వద్ద స్వామి, అమ్మవార్లతో పాటు పరివార దేవతా మూర్తులను అలంకరించారు. ఉత్సవమూర్తులతో పాటు వివిధ ఆయుధాలకు విశేష పూజలు జరిపారు. ధ్వజ గురుకుల్ సురేష్ గురుకుల్ నేతృత్వంలో పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్, డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి పాల్గొన్నారు.





వానొస్తే ఇలా... ఎండొస్తే అలా

నాయుడుపేట పడమర వీధి రోడ్డు దెబ్బ తిని పెద్ద పెద్ద గుంతలతో దర్శనమిస్తోంది. ఐదేళ్ల కాలంలో రోడ్డును పట్టించుకున్న దాఖలాలు లేకపోవడంతో రోడ్డు రూపుకోల్పోయింది. చిన్న చినుకు పడినా గుంతల్లో నీరు నిలిచి వాహనదారులకు ఇబ్బందిగా మారింది. మరోవైపు ఎండ కాస్తే దుమ్ము విపరీతంగా లేస్తోంది. దీంతో సమీప దుకాణదారులు, ప్రజలు దుమ్ము వల్ల అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై మేనకూరు సెజ్‌లోని కంపెనీలకు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. భారీ వాహనాలు గుంతల్లో ఇరుక్కోవడంతో డ్రైవర్లు నానా అవస్థలు పడుతున్నారు. గతంలో పురపాలక అధికారులు కొంత నిధులు ఖర్చు చేసి గుంతలను పూడ్చారు. అయితే మళ్లీ సమస్య మొదటికొచ్చింది. రోడ్డును శాశ్వతంగా బాగు చేయాలని పుర ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై కమిషనర్ ఫజులుల్లాను వివరణ కోరగా రోడ్డును బాగు చేసేందుకు ర.భ.శాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

ఆగ్రహంతో మద్యం దుకాణం మూసివేత

వరదయ్యపాలెం: అధిక ధరకు మద్యం విక్రయిస్తుండటంతో మద్యం ప్రియులు ఆగ్రహంతో దుకాణాన్ని మూసివేసి నిరసన తెలిపిన ఘటన వరదయ్యపాళెంలో శుక్రవారం రాత్రి జరిగింది. వరదయ్యపాళెం పంచాయతీ గోవర్ధనపురంలోని ప్రభుత్వ మద్యం దుకాణంలో ఒక్కో మద్యం బాటిల్‌పై నిర్ణీత ధర కంటే రూ.10లు అధికంగా వసూలు చేశారు. ఏమిటని ప్రశ్నిస్తే.. 'మా ఇష్టం ఇలాగే అమ్ముతాం. కొనండి లేకపోతే మానేయండి' అని సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించిన మద్యం ప్రియులు సిబ్బందితో ఘర్షణ పడి దుకాణాన్ని మూసివేశారు.



సిబ్బందిని నిలదీస్తున్న స్థానికులు

ఒక మద్యం దుకాణానికి సరాసరి 17 దరఖాస్తులు

తిరుపతి(నేరవిభాగం): మద్యం దుకాణాలకు దరఖాస్తుల గడువు శుక్రవారం ముగిసింది. చివరి రోజు రాత్రి 8.30 గంటల వరకు 3,772 దరఖాస్తులు 227 దుకాణాలకు దాఖలయ్యాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో రశీదుల కోసం క్యూలో నిలబడ్డవారు. దాదాపు మరో 200 మంది వరకు ఉన్నారు. దరఖాస్తులు 4 వేల వరకు దాఖలవుతాయని అధికారులు భావిస్తున్నారు. చివరి రోజు మాత్రం రాత్రి సమాచారం మేరకు 1,114 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు ఒక్కో దుకాణానికి సుమారు 17 దరఖాస్తులు అందాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఆవరేజ్‌లో జిల్లా చివరి రెండో స్థానంలో నిలిచింది. దరఖాస్తుల ద్వారా సుమారు రూ. 80 కోట్లు రాబడి అందింది. ఈ నెల 14వ తేదీ స్థానిక శిల్పారామంలో లక్కీడిప్ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లీశ్వరరెడ్డి, ఏఈఎస్ వాసుదేవ చౌదరి పేర్కొన్నారు.

అపాచీలో మహిళా కార్మికురాలి హత్య

తడ, న్యూస్‌టుడే: అపాచీ పరిశ్రమలో మహిళా కార్మికురాలు హత్యకు గురైంది. శుక్రవారం తడ మండలం మాంబట్టులో ఈ దారుణం చోటు చేసుకుంది. విధుల్లో ఉన్న కార్మికురాలు గొంజి వనజ(28)ను అదే పరిశ్రమలో పని చేస్తున్న మీజూరు సురేష్ కత్తితో పొడిచి హత్య చేశాడు. వీరిద్దరిదీ చిట్టమూరు మండలం కుమ్మరిపాలెం. గొంజి వనజ భర్త వెంకటాద్రి వీరితోపాటే ఇదే పరిశ్రమలో పని చేస్తున్నారు. శుక్రవారం వీరందరూ పనులకు వచ్చారు. కొన్నాళ్ల నుంచి వనజను సురేష్ వేధిస్తున్నాడు. ఈ విషయమై ముగ్గురి మధ్య శుక్రవారం వివాదం చోటుచేసుకుంది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో కె ప్లాంట్‌లో పని చేస్తున్న మీజూరు సురేష్ లెదర్ కోసే కత్తితో డి ప్లాంట్‌లోకి వచ్చి వనజను వెనుక నుంచి మెడపై మూడుసార్లు పొడిచాడు. తీవ్ర రక్తస్రావమైన ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. సహచర కార్మికులు ఆమెను అపాచీ అంబులెన్స్‌లో సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. హత్యకు పాల్పడ్డ సురేష్‌ను స్థానిక పరిశ్రమ సెక్యూరిటీ సిబ్బంది తడ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ ఎస్సై కొండప్పనాయుడు తెలిపారు.



వనజ(పాతచిత్రం)

కన్నతల్లిని హతమార్చిన కసాయి

చిల్లకూరు, న్యూస్‌టుడే: నవమాసాలు మోసి.. పురిటి నొప్పులు భరించి.. కడుపు చించుకొని జన్మనిచ్చిన తల్లికి కొడుకే కాలయముడయ్యాడు. కన్న తల్లిని కత్తితో నరికి అతి కిరాతకంగా హతమార్చిన ఉదంతం తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం కమ్మవారిపాలెంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన నక్కా సుశీలమ్మ(47), సురేష్ దంపతులకు ఇద్దరు సంతానం. మనోజ్(22) పెద్దవాడు కాగా, కుమార్తె చిన్నది. ప్రైవేటు దుకాణాల్లో పనిచేస్తుండటంతో ఏడాది కిందట తల్లిదండ్రులు కుమారుడికి బైక్ కొనిచ్చారు. కొంతకాలానికే దాన్ని దొంగలు అపహరించుకెళ్లారు. అప్పటి నుంచి కొత్తది తీసివ్వాలని ఇంట్లో ఒత్తిడి చేసేవాడు. వారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బిడ్డకు సర్దిచెప్పి నెట్టుకొస్తున్నారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై పనులకెళ్లడం మానేశాడు. మద్యానికి బానిసయ్యాడు. చెడు స్నేహాలు చేసి జులాయిగా తిరుగుతుండటంతో తల్లిదండ్రులు అందరి ముందు మందలించారు. దీన్ని జీర్ణించుకోలేని మనోజ్ కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి తల్లి సుశీలమ్మ ఇంట్లో భోజనం చేస్తుండగా, తండ్రి పక్కనే మంచంపై పడుకుని టీవీ చూస్తున్నారు. అంతలోనే ఇంటికి వెళ్లిన మనోజ్ కోపోద్రిక్తుడై కత్తితో తల్లి తలపై నరికాడు. కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం తొలుత గూడూరులోని ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఘటనాస్థలాన్ని ఎస్సై సురేష్‌బాబు పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.



సుశీలమ్మ (పాతచిత్రం)

శ్రీకాళహస్తి

•శ్రీకాళహస్తి •సత్యవేడు

బాధ్యతల స్వీకరణ



కేవీబీపురం, న్యూస్‌టుడే: కేవీబీపురం ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా రాధారాణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పిచ్చాటూరు ఎంపీడీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న ఈమె సాధారణ బదిలీల్లో భాగంగా కేవీబీపురం ఎంపీడీవో కార్యాలయానికి ఏవోగా వచ్చారు. ఇక్కడ ఎంపీడీవోగా ఎవరూ లేకపోవడంతో ఈమెను ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా జిల్లా అధికారులు నియమించారు.

వంతెనకు మరమ్మతులు

స్పందనకు వందనం

బీఎన్‌కండ్రిగ: శ్రీకాళహస్తి-తడ మార్గంలో కాళంగినదిపై గుంతలమయమైన వంతెనకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. కాళంగినదిపై ఉన్న వంతెన అడుగడుగునా గుంతలతో ఉండటంతో దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 9న 'వంతెనపై గుంత.. వాహనదారుల చింత' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన వీఆర్వో రంగయ్య వంతెనపై ఉన్న గుంతలను మట్టితో పూడ్చారు.

పరశురామేశ్వరస్వామి సేవలో బొజ్జల కుటుంబం



బొజ్జల కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు అందజేస్తున్న వేదపండితులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: గుడిమల్లంలోని పరశురామేశ్వరస్వామి ఆలయాన్ని బొజ్జల కుటుంబ సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. శరన్నవరాత్రులను పురస్కరించుకుని బొజ్జల బృందమ్మ, రిషితారెడ్డితో కలిసి కుటుంబసభ్యులు ఆలయానికి చేరుకుని శ్రీఆనందవల్లి దేవికి సారె అందజేశారు. ఆలయ వేదపండితులు ఆశీర్వచనాలు ఇచ్చారు.



పాపానాయుడుపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు

బాల్య వివాహాలు నియంత్రించాలి

ఏర్పేడు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను నియంత్రించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రగతి స్వచ్ఛంద సంస్థ మండల సమన్వయకర్త సుభాష్ తెలిపారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పాపానాయుడుపేట పరిసర ప్రాంతాల్లో శుక్రవారం అవగాహన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లింగ వివక్షత లేకుండా పిల్లలను సమానంగా పోషించడంతో పాటు ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని వివరించారు. బాలికల సాధికారిత గురించి అవగాహన కల్పించారు.

దుకాణాలకు అనుమతి వద్దు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో టపాసు దుకాణాల ఏర్పాటుకు అనుమతి వద్దని పీడీఎస్‌యూ నేతలు కోరారు. ఈ విషయమై ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డిని శుక్రవారం కలిసి విన్నవించారు. కళాశాల ఆవరణలో దుకాణాల ఏర్పాటు సురక్షితం కాదని, సమీపంలో ఏరియా ఆస్పత్రి, బస్టాండు ఉన్నాయని ఈ కారణంగా ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడే అవకాశముందన్నారు. పీడీఎస్‌యూ నాయకులు జాకీర్, రవి, మునిచందు, మణికంఠ, రిజ్వాన్, సల్మాన్ పాల్గొన్నారు.

యమవేగం.. బెంబేలెత్తుతున్న జనం..!

❖ ప్రాణసంకటంగా మారిన క్వారీ వాహనాలు ❖ కొరవడిన అధికారుల పర్యవేక్షణ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సత్యవేడు-వరదయ్యపాళెం మండలాల సరిహద్దు పరిధిలోని పలు క్వారీల నుంచి తమిళనాడుకు వెళ్లే భారీ వాహనాల అతివేగం ప్రజల ప్రాణాల పాలిట సంకటంగా మారింది. దీంతో ఈ రెండు మండలాల పరిధిలోని ప్రజలు రోడ్డుపైకి రావాలంటే బెంబేలెత్తుతున్నారు. టిప్పర్లు, లారీల యమ వేగానికి అడ్డూ అదుపు లేకపోవడం, అధికారుల పర్యవేక్షణ కొరవడటం ప్రజల పాలిట శాపంగా మారింది.

సత్యవేడు, వరదయ్యపాళెం మండల సరిహద్దులోని వెంకటాపురం, పీపీపురం, చమర్తికండ్రిగ గ్రామాల్లో వైకాపాకు చెందిన పలు క్వారీలున్నాయి. ఈ క్వారీల నుంచి నిత్యం వందలాది భారీ వాహనాలు సత్యవేడు మండలాల పరిధిలోని గ్రామాల నుంచే కాకుండా, వరదయ్యపాళెం మండల పరిధిలోని చిన్నపాండూరు, వడ్డెకండ్రిగ, వీకేఆర్‌పై కాలనీ గ్రామాల మీదుగా శ్రీసిటీ పరిధిలోని చెరివి నుంచి తమిళనాడుకు వెళ్తుంటాయి. ఈ వాహనాల అతివేగం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఇదే ప్రత్యక్ష నిదర్శనం

తాజాగా చిన్నపాండూరు వద్ద వెళ్తున్న ఓ ఆటోను వెనుక నుంచి టిప్పర్ ఢీకొంది. దీంతో అక్కడే ఉన్న స్థానికులు వాహనాన్ని అడ్డుకుని డ్రైవరును నిలదీశారు. ఇటీవలే రాత్రివేళ ఓ గుర్తుతెలియని వృద్ధురాలిని గుర్తుతెలియని వాహనం ఢీకొన్న విషయం తెలిసిందే. కొత్తగా వివాహమైన ఓ యువకుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఘటనలున్నాయి. సమస్యను పోలీసులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి ఫలితం లేదని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శ్రీసిటీ పరిశ్రమలు, అపోలో, హీరో పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగులు విధులు ముగించుకుని రాత్రివేళల్లో ద్విచక్ర వాహనాలలో ఈ మార్గంలో వెళ్తూ ప్రమాదాల గురైన ఘటనలు లేకపోలేదు. రాత్రివేళల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఈ మార్గంలో ప్రయాణించాల్సి వస్తోందని ద్విచక్ర వాహన చోదకులు వాపోతున్నారు. మరోవైపు రాత్రివేళల్లో భారీ వాహనాల రాకపోకలతో విపరీతంగా శబ్దాలు వస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి భారీ వాహనాల అతివేగాన్ని నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.



ఆటోను ఢీకొన్న క్వారీ వాహనాన్ని ఆపి, నిలదీస్తున్న స్థానికులు (పాతచిత్రం)

పేదలకు చీరల పంపిణీ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజీవ్‌నగర్ ఎస్సీ కాలనీలోని పేదలకు బొజ్జల బృందమ్మ శుక్రవారం చీరలు పంపిణీ చేశారు. ఈ విజయదశమి అందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







నారాయణవనం: సరస్వతీదేవిగా ❖ రేణిగుంట: కూరగాయల అలంకారంలో ❖ తొట్టంబేడు: మహిషాసుర మర్దనిగా బంగారమ్మ ❖ నాగలాపురం.. సరస్వతీదేవిగా మరగదాంబికాదేవి ❖ వరదయ్యపాళెం: మహిషాసుర మర్దనిగా కామక్షమ్మ

ఉగ్రరూపిణి.. అసుర సంహారిణి

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం శ్రీకాళహస్తి, సత్యవేడు నియోజకవర్గాల్లోని శక్తి ఆలయాల్లోని అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేశారు. మహిళలు అధిక సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి పూజలు నిర్వహించారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. **- న్యూస్‌టుడే బృందం**







వరదయ్యపాళెం: కాళికాదేవిగా.. ❖ ఏర్పేడు: గుడిమల్లంలో శ్రీమహిషాసుర మర్దనిగా ఆనందవల్లిదేవి ❖ ఏర్పేడు: చిందేపల్లిలోని శ్రీసిద్ధేశ్వరస్వామి ఆలయంలో.. ❖ శ్రీకాళహస్తి: కాళీ రూపంలో కరుమారియమ్మ ❖ శ్రీకాళహస్తి: మహిషాసుర మర్దనిగా పొన్నాలమ్మ



ఎన్ఎంయూలో చేరిన వైఎస్సార్ యూనియన్ నాయకులు

ఎన్ఎంయూలో చేరిక

సత్యవేడు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో ఎన్ఎంయూ ఎల్లప్పుడు ముందుంటుదని ఎన్ఎంయూ రాష్ట్ర కార్యదర్శి చెంచులయ్య, జిల్లా సెక్రటరీ బీఎస్ బాబు స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక యూనియన్ కార్యాలయంలో ఎన్ఎంయూ జిల్లా అధ్యక్షుడు పెరుమాళ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆర్టీసీ యూనియన్‌కు చెందిన 35 మంది నేషనల్ మజ్దూర్ యూనియన్‌లో చేరారు.

క్యాన్సర్ బాధితురాలికి ఉపాధ్యాయుల చేయూత

నాగలాపురం: నిండ్ర మండలం నెట్టేరి గ్రామానికి చెందిన జయలక్ష్మి క్యాన్సర్‌తో బాధపడుతూ తిరుపతిలోని స్విమ్స్ వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ఆర్థిక ఇబ్బందులు గుర్తించిన ఉపాధ్యాయుడు రాధాకృష్ణబాబు తన సహచర ఉపాధ్యాయుల సాయంతో రూ.17 వేల నగదును శుక్రవారం తిరుపతిలోని వైద్యశాలలో అందజేశారు. ఉపాధ్యాయులు ముదిగుళం బాబు, జనార్దన్, నాగేశ్వరరావు, చెన్నకృష్ణ పాల్గొన్నారు.



బాధితురాలికి నగదు అందిస్తున్న ఉపాధ్యాయులు

వేలం ప్రకటన

మ.రా.రాజశ్రీ శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P.No: 24/17 - O.S.No: 142/15

కందాటి ఈశ్వరరెడ్డి - D.Hr
లేబాక సుబ్బరామరెడ్డి - J.Dr

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై కేసులో D.Hr కి రావలసిన బాకీ నిమిత్తం J.Dr కి చెందిన దిగువ తెలిపిన షెడ్యూలు స్థిరాస్తిని 28-10-2024న పై కోర్టు యందు ఉదయం 10.30 గం॥ వేలం వేయబడును. ఆసక్తిగలవారు వేలం పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

చిత్తూరు జిల్లా ప్రస్తుతం తిరుపతి జిల్లా - శ్రీకాళహస్తి సబ్‌డి - శ్రీకాళహస్తి మండలం - పుల్లారెడ్డి కండ్రిగ గ్రామం - నంజ పొలాలు.

S.No.	సర్వేనెం	విస్తీర్ణం	హద్దులు
1)	97/10	Ac-0.56 Cents	తూర్పు: J.Dr నేల, దక్షిణం: గురువారెడ్డి మరియు ఇతరుల నేల, పడమర: గురువారెడ్డి నేల మరియు ఉత్తరం: మునిరత్నం రెడ్డి నేల. D.Hr Value: 12,000/-
2)	97/11	Ac-0.22 Cents	తూర్పు: మునిరత్నం రెడ్డి నేల, దక్షిణం: మునిక్రిష్టారెడ్డి నేల, పడమర మరియు ఉత్తరం:J.Dr నేల D.Hr Value: 44,000/-
3)	62/11	Ac-0.35 Cents	తూర్పు: మునిక్రిష్టా రెడ్డి నేల, దక్షిణం: J.Dr నేల పడమర: నేల మరియు ఉత్తరం:సుందరబత్తెమ్మ నేల D.Hr Value: 70,000/-

E.C - Nil - తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రార్ వారి ప్రకారం

ఇట్లు: **బి.మునిశంకర రెడ్డి, అడ్వొకేటు**




ఏర్పేడు మండలంలోని రావిళ్లవారికండ్రిగలో వీధులు పల్లంగా ఉండటంతో చిన్నపాటి వర్షం పడినా నీరు నిల్వ ఉంటోంది. యాదవ వీధిలోని శ్రీకృష్ణ ఆలయం ముందు భాగంలో రోడ్డు గుంతగా ఉండటంతో గ్రామంలోని నీరంతా ఇక్కడ ఉంటోంది. ఏళ్ల తరబడి ఈ సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. రోజుల తరబడి నీరు ఇలా ఉండటంతో దుర్గంధం వస్తోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో సౌభాగ్యంను వివరణ కోరగా పరిశీలించి నీరు నిల్వ చేరకుండా చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, ఏర్పేడు

చినుకు పడితే చెరువే

ఆలయానికి నగదు విరాళం

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లంలో వెలసిన శ్రీపరశురామేశ్వరస్వామి ఆలయానికి రాష్ట్రీయ సేవా సంస్థ నగదును విరాళంగా అందజేసింది. ఆ సంస్థ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం నాయుడు శుక్రవారం ఆలయానికి చేరుకుని రాస్ వ్యవస్థాపకుడు మునిరత్నం నాయుడు జ్ఞాపకార్థం రూ.5లక్షల నగదును ఆలయ ఛైర్మన్ గిరినాయుడుకి అందజేశారు. గుడిమల్లం ఆలయానికి చేరుకునే భక్తులకు ఉపయోగకరంగా అతిథి గృహ నిర్మాణానికి నగదు వినియోగించాలని తెలిపారు. ఆలయ అధికారులు రాస్ సంస్థ ప్రతినిధులకు దర్శన ఏర్పాట్లు నిర్వహించి సత్కరించారు.



ఆలయ ఛైర్మన్ గిరినాయుడుకి నగదు అందజేస్తున్న రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం నాయుడు

వినాయకుడి సేవలో శ్రీకాళహస్తి ఆలయ ఈవో

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారిని దేవదాయశాఖ తిరుపతి ఆర్‌జేసీ, శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ కుటుంబ సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో పి.గురుప్రసాద్ వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయ మర్యాదల ప్రకారం శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ రవి ఉన్నారు.



శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్‌కు ప్రసాదం అందిస్తున్న ఈవో గురుప్రసాద్

ఇసుక అక్రమ రవాణాపై చర్యలు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: నియోజకవర్గ పరిధిలో స్వర్ణముఖినది నుంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలకు ఉపక్రమించారు. అక్రమార్కులు నది నుంచి ఇసుకను యంత్రాలతో తరలిస్తున్నట్లు పత్రికల్లో కథనాలు రావడంతో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి స్పందించారు. ఈ నేపథ్యంలో మండలంలోని పెన్నలపాడు, ఏర్పేడు మండలంలోని మోదుగులపాలెం స్వర్ణముఖినది ప్రాంతాలను సిబ్బందితో కలిసి గురువారం అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేశారు. నదిలోకి వాహనాలు వెళ్లకుండా రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో పెన్నలపాడు వద్ద కందకాలు తవ్వించారు. ఎక్కడైనా అనుమతుల్లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు ఫిర్యాదులు చేస్తే వెంటనే అడ్డుకుంటామని తెలిపారు.



స్వర్ణముఖినదిని పరిశీలిస్తున్న ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, ఎస్సై ఈశ్వరయ్య

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

– రేణిగుంట, న్యూస్‌టుడే:

సమస్య: రేణిగుంట మండలంలోని కరకంబాడి గ్రామంలో రైల్వే గేటు ఎదురుగా ఉన్న వీధిలోని కాలువల్లో చెత్త పేరుకుపోయింది. సమస్యను పలుమార్లు సంబంధిత అధికారులకు చెప్పినా స్పందించలేదు.
- వినోద్, స్థానికుడు

సమాధానం: రెండు రోజుల్లో కాలువలను శుభ్రం చేయిస్తాం.
- ఎంజీ రమేష్, కార్యదర్శి, కరకంబాడి

– న్యూస్‌టుడే, ఏర్పేడు

సమస్య: ఏర్పేడు జడ్పీ పాఠశాల ఆవరణం మందుబాబులకు అడ్డాగా మారింది. ప్రస్తుతం పాఠశాలకు సెలవులు కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే ఉంటున్నారు. క్రీడా మైదానంలో మద్యం సీసాలు పగులకొడుతున్నారు. అధికారులు స్పందించాల్సి ఉంది.
- స్థానికులు

సమాధానం: పాఠశాలవైపు పోలీసు గస్తీని ఏర్పాటు చేస్తాం. ఆకతాయిల ఆగడాలు అరికట్టేందుకు చర్యలు తీసుకుంటాం.
- జయచంద్ర, సీఐ, ఏర్పేడు

– సత్యవేడు, న్యూస్‌టుడే

సమస్య: మండల కేంద్రంలోని వీఎమ్‌కే కల్యాణ మండపం వద్ద ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతింది. ఇటీవల కురిసిన వర్షాలకు గుంతల్లో నీరు నిల్వ ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.
- మౌనరాజ్, స్థానికుడు

సమాధానం: గుంతలను గ్రావెల్‌తో పూడ్చి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం.
- ఇజ్రాయిల్, జేఈ ర.భ శాఖ, సత్యవేడు

దుప్పట్ల పంపిణీ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని చిన్నపాండూరు పంచాయతీ వీకేఆర్‌పై గిరిజన కాలనీలో మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన పాలకమండలి సభ్యుడు పెద్దిరెడ్డి మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకు కోశారు. అనంతరం గిరిజన మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

మృతదేహం వెలికితీత

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని బాలగోపాలపురం వద్ద గురువారం సాయంత్రం తెలుగుగంగ కాలువలో కొట్టుకుపోతున్న గుర్తు తెలియని మృతదేహాన్ని పోలీస్ బృందం శుక్రవారం బయటకు తీసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామస్వామి తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడి మృతి

నాగలాపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని వృద్ధుడు మృతి చెందిన ఘటన మండలంలోని నందనం వద్ద తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. తిరుపతి నుంచి సత్యవేడుకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు నందనం వద్ద రహదారిపై వెళ్తున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొంది. ప్రమాదంలో వృద్ధుడు అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై సునీల్ తెలిపారు.

రూ.2 లక్షల టపాసుల పట్టివేత

నారాయణవనం, న్యూస్‌టుడే: నారాయణవనం మండల పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజశేఖర్ శుక్రవారం తెలిపారు. పాలమంగళం సాలి వీధిలో మునికుమార్ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచారన్నారు. పట్టుబడిన టపాసుల విలువ రూ.2 లక్షలు ఉంటుందన్నారు. కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పేదింటి పిల్లలు.. క్రీడల్లో రత్నాలు

సత్తా చాటుతున్న నారాయణవనం విద్యార్థులు

నారాయణవనం, న్యూస్‌టుడే: పల్లెల్లో పుట్టిన పేదింటి పిల్లలు ఓ పక్క చదువులో రాణిస్తూనే.. క్రీడల్లో సైతం తమ సత్తా చాటుతున్నారు. బడిలో క్రీడా మైదానం, మౌలిక వసతులు అంతంత మాత్రంగానే ఉన్నా.. వ్యాయామ ఉపాధ్యాయుడి శిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొంటూ తమదైన ప్రతిభ కనబరుస్తున్నారు. జాతీయస్థాయిలో రాణించాలన్నదే తమ ఆశయమంటున్నారు నారాయణవనం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు.

వసతులు లేకపోయినా.. మెరుగైన శిక్షణ

పాఠశాలలో మైదాన వసతి లేకపోయినా ఉన్న అరకొర వసతులతోనే విద్యార్థులను ఆటల్లో తీర్చిదిద్దుతున్నాం. విద్యార్థుల ఆసక్తికి తగ్గట్లు శిక్షణ ఇస్తూ, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులు రాణించడం గర్వంగా ఉంది.
- జయప్రకాష్, వ్యాయామ ఉపాధ్యాయుడు

సత్తా చాటెన్.. మునిజీవన్



నారాయణవనంలోని మునికృష్ణయ్య, లీలావతి దంపతుల కుమారుడు మునిజీవన్. స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. విద్యతోపాటు ఆటల్లో ప్రతిభ చాటుతున్న మునిజీవన్ ఆసక్తిని గమనించిన వ్యాయామ ఉపాధ్యాయుడు జయప్రకాష్ మరింత శిక్షణ ఇచ్చాడు. జిల్లా, రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని తనదైన ప్రతిభ చాటాడు.

కృష్ణకిషోర్.. ఆటలో అదుర్స్



స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కృష్ణకిషోర్‌కు క్రీడలపై ఆసక్తి ఎక్కువ. జాతీయ స్థాయిలో రాణించాలన్నదే అతని తపన. విద్యార్థి ఆసక్తిని గమనించిన పీడీ అతనిని మరింత ప్రోత్సహించాడు. ఆటలో మెలకువలు నేర్పించాడు. ఆగస్టులో గుంటూరులో జరిగిన జూనియర్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచాడు.

గూడూరు

• గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట



హెచ్ఐవీ నియంత్రణపై అవగాహన

సూళ్లూరుపేట : హెచ్ఐవీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండలంలోని కుదిరిలో శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం సహకారంతో స్వయం సహాయక సంఘాల సభ్యులతో అవగాహన ర్యాలీ చేపట్టారు.

వారోత్సవాలు విజయవంతం చేయాలి

పెళ్లకూరు, న్యూస్‌టుడే: ఈ నెల 14వ తేదీ నుంచి మండలంలో నిర్వహించే పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలను విజయవంతం చేయాలని తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి అన్నారు. పెళ్లకూరులో మాట్లాడుతూ మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.

'ఆర్టీసీని నిర్వీర్యం చేసిన వైకాపా'

వెంకటగిరి : రాష్ట్రంలో ఆర్టీసీ సంస్థను గత వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ విమర్శించారు. ఆర్టీసీ డిపోలో శుక్రవారం నూతన బస్సు సర్వీస్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత మాజీ సీఎం జగన్ ఆర్టీసీని పట్టించుకోకుండా తన ప్రచార సభలకు వినియోగించుకుని ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేశారని దుయ్యబట్టారు. ఉన్న సర్వీస్‌లను తొలగించడం తప్పిస్తే ఒక్క కొత్త సర్వీస్‌ను ప్రారంభించలేదన్నారు. డిపో మేనేజరు రామ్మకృష్ణ, నేతలు పాల్గొన్నారు.



గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం:
కేజీ రూ. 40 నుంచి రూ. 60 వరకు

రెండో రకం:
కిలో రూ. 30 నుంచి రూ. 40 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

బ్రాయిలర్	136
లేయర్	118
బ్రాయిలర్స్	244
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	268
లేయర్ మాంసం	200










ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: దక్షిణ బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడనున్న నేపథ్యంలో సూళ్లూరుపేట డివిజన్‌లోని ఓజిలి, నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ, సత్యవేడు, వరదయ్యపాళెం, బుచ్చినాయుడుకండ్రిగ మండలాల్లోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో కిరణ్మయి సూచించారు. ఈ మేరకు ఆమె శుక్రవారం అందరు తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఆర్డీవో కార్యాలంయలో ఇప్పటికే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎక్కడైనా అత్యవసరమైతే ఫోన్ నంబరు 94419 84020కు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే సూళ్లూరుపేట పురపాలక కార్యాలయంలోనూ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ కె.చిన్నయ్య తెలిపారు.









స.హ చట్టంతో అవినీతి నిర్మూలన సాధ్యం

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టం దరఖాస్తు ద్వారా అవినీతి నిర్మూలన సాధ్యమవుతుందని సహచట్టం పరిరక్షణ తిరుపతి జిల్లా కార్యదర్శి తీగల బాబ్జార్ తెలిపారు. చట్టం అమల్లోకి వచ్చి 19 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయన పిల్లారిగుంట వీధిలో తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ చట్టం ద్వారా విలువైన ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాదారుల నుంచి కాపాడినప్పటికీ రాజకీయ జోక్యం ఉంటుందన్నారు.

సీపీఎం మండల కార్యదర్శిగా మహేష్‌బాబు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట మండలం సీపీఎం కార్యదర్శిగా మహేష్‌బాబును నియమించినట్లు జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు పేర్కొన్నారు. నాయుడుపేట సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం సీపీఎం మహాసభలు నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు పుల్లయ్య, ముకుంద, శంకర్, శ్రీనివాసులు, వీరాస్వామి, పద్మమ్మ, శ్యామలమ్మ, విజయమ్మలు పాల్గొన్నారు.





కెనరా బ్యాంక్ Canara Bank

(భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate

ప్రాంతీయ కార్యాలయం : నెల్లూరు
రికవరీ సెక్షన్, రిత్విక్ ఎన్‌క్లేవ్, ఎ.కె.నగర్, నెల్లూరు-4.
ఫోన్: 0861-2326707, మొబైల్: 9440905330

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద ఆస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది **30.10.2024**న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: తేది. 30.10.2024, ఉ॥ 10.30 గం.లకు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పీఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (E-bkray) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 28.10.2024, సా॥ 5.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, కందుకూరు బ్రాంచ్ (6162), ఫోన్: 9491730758

1. ఋణగ్రహీత: శ్రీ గంగాడి వెంకటరావు, తండ్రి: నరసింహం మరియు హామీదారు: శ్రీ ఎమ్. బాలచంద్ర, తండ్రి: కోటయ్య. తేది 03.10.2024 నాటికి బకాయి మొత్తం: రూ. 7,41,491.18/- + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్-రిజిస్ట్రేషన్, వలేటివారిపాలెం మండలం, సమీరపాలెం గ్రామం, ఎస్ నెం.286/2హెచ్ నందు 239 1/9 చ॥గ॥ల రెసిడెన్షియల్ భూమి & బిల్డింగ్. హద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు , దక్షిణం: పాలడుగు రామమూర్తి యొక్క ఇంటి స్థలం, పడమర: దివి మల్లిఖార్జున యొక్క స్థలం, ఉత్తరం: గంగడి శివయ్య యొక్క ఖాళీ స్థలం.
రిజర్వు ధర: రూ. 12,53,000/- | **ధరావత్తు సొమ్ము: రూ. 1,25,300/-**

కెనరా బ్యాంక్, ఆత్మకూరు-II (13465), ఫోన్: 9440905239

2. ఋణగ్రహీత: శ్రీమతి షేక్ రహీసుమా, భర్త: గేటు నజీర్. తేది 03.10.2024 నాటికి బకాయి మొత్తం: రూ.5,83,875.66, + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్, ఆత్మకూరు సబ్-జిల్లా, ఆత్మకూరు మున్సిపాలిటీ, ఆత్మకూరు టౌన్, ఆత్మకూరు రెవెన్యూ గ్రామం, ఎస్ నెం. 973-1, డి నెం. 2/132 కలిగిన 15 అంకణములు లేదా 1080 చ॥అ॥లు ఖాళీ స్థలంలో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ నిర్మాణపు ఏరియా 602 చ॥అ॥లు, అసెస్‌మెంట్ నెం. 513 మరియు ఫస్ట్‌ఫ్లోర్ నిర్మాణపు ఏరియా 756 చ॥అ॥లు, అసెస్‌మెంట్ నెం. 3996 కలిగిన **ఆర్‌సిసి స్లాబ్ 2 అంతస్తుల బిల్డింగ్ యావత్తు. హద్దులు:** తూర్పు: పెల్లకూరు రమణా రెడ్డి యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: షేక్ ఖాజా రసూల్ ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: టి సరసయ్య ఇంటి స్థలం.
రిజర్వు ధర: రూ. 23,96,000/- | **ధరావత్తు సొమ్ము: రూ. 2,39,600/-**

కెనరా బ్యాంక్, నెల్లూరు దర్గామిట్ట బ్రాంచ్ (13462), ఫోన్: 9440905285

3. ఋణగ్రహీత(లు): M/s కార్తికేయ ఆక్వా నీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీ వేటూరి గిరి బాబు రెడి. తేది **03.10.2024** నాటికి బకాయి మొత్తం: రూ. **2,08,43,687.51/-** + తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:
ఆస్తి నెం-1: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2240/2011, తేది. 19-10-2011: నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి గ్రామం & పోస్ట్, ఆది శంకర టెక్నో స్కూల్ & N.B.K.R ఇంజినీరింగ్ కళాశాల దగ్గర, సర్వే నెం. 247-A, ప్లాట్ నెం:102 & 103, డాక్యుమెంట్ నెం: 2240/2011 ప్రకారం ప్లాట్ నెం:102లో 30.42 అంకణములు, ప్లాట్ నెం.103లో 25 అంకణములు **మొత్తం 55.42 అంకణములు లేదా 443.36 చ॥గ॥ ఖాళీ నివాస స్థలం. ప్లాట్ నెం: 102కు హద్దులు:** తూర్పు: 25 అ॥ వెడల్పు లే-అవుట్ రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం.103, ఉత్తరం: 30 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 103. **ప్లాట్ నెం: 103కు హద్దులు:** తూర్పు: 25 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం 118, ఉత్తరం: ప్లాట్ నెం 102, దక్షిణం: ప్లాట్ నెం 104.
రిజర్వు ధర: రూ. 9,20,000/- | **ధరావత్తు సొమ్ము: రూ. 92,000/-**

ఆస్తి నెం-2: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.2241/2011, తేది. 19-10-2011: నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి గ్రామం & పోస్ట్, ఆది శంకర టెక్నో స్కూల్ & N.B.K.R ఇంజినీరింగ్ కళాశాల దగ్గర, సర్వే నెం. 247-A, ప్లాట్ నెం: 74 & 75. డాక్యుమెంట్ నెం: 2241/2011 ప్రకారం ప్లాట్ నెం. 74లో 20.83 అంకణములు, ప్లాట్ నెం.75లో 20.83 అంకణములు **మొత్తం 41.66 అంకణములు లేదా 333.28 చ॥గ॥ ఖాళీ నివాస స్థలం. ప్లాట్ నెం: 74 హద్దులు:** తూర్పు: 25 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, పశ్చిమం: ప్లాట్ నెం.93, ఉత్తరం: ప్లాట్ నెం.73, దక్షిణం: ప్లాట్ నెం. 75. **ప్లాట్ నెం: 75 హద్దులు:** తూర్పు: 25 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, పశ్చిమం : ప్లాట్ నెం 92, ఉత్తరం: ప్లాట్ నెం 74, దక్షిణం: 40 వెడల్పు రోడ్డు.
రిజర్వు ధర: రూ.7,20,000/- | **ధరావత్తు సొమ్ము: రూ. 72,000/-**

ఆస్తి నెం-3: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.517/2015, తేది. 27-06-2015: కోట మండలం, కోట గ్రామం & పంచాయితీ, టిటిడి కళ్యాణ మండపం ప్రక్కన, పట్టా నెం.656, డివిజన్ నెం: 1407/1, సబ్ డివిజన్ సర్వే నెం: 1407-1బి, ప్లాట్ నెం.4, డి.నెం. 4/591, రెసిడెన్షియల్ ఇల్లు, డాక్యుమెంట్ నెం: 517/2015 ప్రకారం అవిభాజ్యపు వాటా 4.68 అంకణములు లేదా 37.44 చ॥గ॥ భూమితో డిఆర్‌ఆర్ బిల్డర్స్ అపార్ట్‌మెంట్స్, గ్రౌండ్ ఫ్లోర్‌లోని **ఫ్లాట్ నెం.004. హద్దులు:** తూర్పు: 22 అ॥ వెడల్పు రోడ్డు, పశ్చిమం: టిటిడి కళ్యాణమండపం రహదారులు & కె పరంధామి రెడ్డి మిగతా స్థలం, ఉత్తరం: డి. రఘురామి రెడ్డి ప్లాట్లు, దక్షిణం: 20 అ॥ వెడల్పు రోడ్డు. **ఫ్లాట్ నెం. 004కి హద్దులు:** తూర్పు: శూన్యాకాశం, పశ్చిమం: ఓపెన్ వరండా, ఉత్తరం: శూన్యాకాశం, దక్షిణం: ఓపెన్ వరండా.
రిజర్వు ధర: రూ. 25,00,000/- | **ధరావత్తు సొమ్ము: రూ. 2,50,000/-**

ఆస్తి నెం-4: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.1222/2015, తేది. 09-12-2015: నెల్లూరు జిల్లా, కోట మండలం, విద్యా నగర్ గ్రామం, విజయకాలనీ, గూడలి మజారా, వార్డ్ నెం.7, అసెస్‌మెంట్ నెం: 1168, సర్వే నెం. 245-4, పట్టా నెం: 84, డి నెం: 6/197, డాక్యుమెంట్ నెం: 1222/2015 ప్రకారం **మొత్తం 86 అంకణములు లేదా 688 చ॥గ॥లలోని నివాస ఇల్లు. హద్దులు:** తూర్పు: కె పరంధామి రెడ్డి ప్లాట్, పశ్చిమం: టిటిడి కళ్యాణ మండపం రోడ్డు, ఉత్తరం: సిమెంట్ రోడ్డు. దక్షిణం: జి. సుధాకర్ రెడ్డి & జి శారదమ్మల స్థలం.
రిజర్వు ధర: రూ. 67,80,000/- | **ధరావత్తు సొమ్ము: రూ. 6,78,000/-**

ఆస్తి నెం-5: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.228/2016, తేది. 09-03-2016: నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి గ్రామం & పంచాయితీ, ఆది శంకర టెక్నో స్కూల్ & N.B.K.R ఇంజినీరింగ్ కళాశాల దగ్గర, సర్వే నెం. 247-A, డాక్యుమెంట్ నెం: 228/2016 ప్రకారం ప్లాట్ నెం: 66,67,68,99,100 & 101 నందు **126.72 అంకణములు లేదా 1013.76 చ॥గ॥ విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం. ప్లాట్ నెం: 66,67,68,99,100 & 101లకు హద్దులు:** తూర్పు: 25 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, పశ్చిమం: 25 అ॥ వెడల్పు రోడ్, ఉత్తరం: 30 అ॥వెడల్పు లేఅవుట్ రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 609 & 98.
రిజర్వు ధర: రూ. 21,00,000/- | **ధరావత్తు సొమ్ము: రూ. 2,10,000/-**

ఆస్తి నెం-6: రిజిస్టర్డు సేల్ డీడ్ నెం.227/2016, తేది. 09-03-2016: నెల్లూరు జిల్లా, కోట మండలం, గూడలి గ్రామం & పంచాయితీ, ఆది శంకర టెక్నో స్కూల్ & N.B.K.R ఇంజినీరింగ్ కళాశాల దగ్గర, సర్వే నెం. 247-A, డాక్యుమెంట్ నెం: 227/2016 ప్రకారం ప్లాట్ నెం:61,62,63,64 & 65లో **176.36 అంకణములు లేదా 1410.56 చ॥గజాలు విస్తీర్ణం గల ఖాళీ నివాస స్థలం. ప్లాట్ నెం: 61,62,63,64 & 65లకు హద్దులు:** తూర్పు: ప్లాట్ నెంలు 38,39,41 & 42, పశ్చిమం: 25 అ॥వెడల్పు రోడ్, ఉత్తరం: 30 అ॥ వెడల్పు లేఅవుట్ రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 60.
రిజర్వు ధర: రూ. 29,20,000/- | **ధరావత్తు సొమ్ము: రూ. 2,92,000/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, నెల్లూరు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్ (Ebkray), వెబ్‌పోర్టల్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com

తేది: 03.10.2024, ప్రదేశం: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

పొర్లుకట్ట పనుల్లో నాణ్యతపై ఫిర్యాదు

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం వద్ద గత ఏడాది వరదల్లో కొట్టుకుపోయిన నది పొర్లుకట్ట పనులు ప్రస్తుతం రూ.1.70 కోట్ల అంచనాలతో జరుగుతున్నాయని ఆ పనుల్లో నాణ్యత లేదని గ్రామ తెదేపా నేత గుండాల శ్యామ్‌సుందర్ రెడ్డి శుక్రవారం జలవనరుల శాఖ ఇంజినీర్లకు ఫిర్యాదు చేశారు. నది వద్ద నిర్మిస్తున్న సిమెంటు గోడకు ఇరువైపులా కంకర అడుగు మందం వేసి పోయవలసిన నదిలోని ఇసుకను పోసి సరిపెడుతున్నారని, గుత్తేదారు వద్ద పనిచేసే ఉద్యోగి పెత్తనం చేస్తున్నారని పేర్కొన్నారు.





ఉరేసుకుని గుర్తు తెలియని వ్యక్తి మృతి

గూడూరుపట్టణం, న్యూస్‌టుడే: గూడూరు పట్టణంలోని రైల్వే జంక్షన్ సమీపంలోని పాత రైల్వేస్టేషన్ వద్ద చెట్టుకు ఉరేసుకుని గుర్తు తెలియని వ్యక్తి(58) మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఒకటో పట్టణ సీఐ శేఖర్‌బాబు కథనం మేరకు గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలాన్ని పరిశీలించామన్నారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని మార్చురీ తరలించి పరీక్షల నిమిత్తం పట్టణంలోని ప్రాంతీయ వైద్యశాలకు తరలించినట్లు న్యారు. మృతుడు బులుగు రంగు చొక్కా, ఎరుపు రంగు పంచె ధరించి ఉన్నట్లు తెలిపారు.





త్వరలో మహిళలకు ఉచిత బస్సు


నూతన బస్సులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరుపట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని త్వరలో ప్రారంభిస్తారని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు ఆర్టీసీ డిపోలో గూడూరు-పొదలకూరు మార్గాల మధ్య నూతన బస్ సర్వీసులను శుక్రవారం ప్రారంభించారు. ఆర్టీసీ డీఎం వెంకటేశ్వరరావు, సూపరింటెండెంట్ మస్తానయ్య, తెదేపా నాయకులు నెలబల్లి భాస్కర్‌రెడ్డి, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, లీలావతి, శ్రావణి, కల్పన, భారతి తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరు, న్యూస్‌టుడే: యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా స్నేహ భావం పెంపొందుతుందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. క్రీడాకారులు శ్రీనివాసులు, సత్యస్వరూప్ జ్ఞాపకార్థం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్లకూరులోని ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లా స్థాయి ఇన్విటేషన్ పోటీలను శుక్రవారం ప్రారంభించారు. క్రీడా పోటీలకు నియోజకవర్గ కేంద్రం నిలవడం తమకెంతో గర్వకారణమన్నారు. తెదేపా నేతలు పట్టాభిరెడ్డి, రామచంద్రారెడ్డి, రామ్‌ప్రసాద్, లీలావతి, అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అమ్మవారి ఉత్సవాలు


కోట: మాతంగీదేవి అలంకారంలో కోటమ్మదేవత


సూళ్లూరుపేట: చాముండేశ్వరిగా కన్యకా పరమేశ్వరి


సూళ్లూరుపేట: బొమ్మల కొలువు


సూళ్లూరుపేట: రాజరాజేశ్వరి అలంకారంలో చెంగాళమ్మ


చిల్లకూరు: మహిషాసుర మర్దనిగా ముత్యాలమ్మ


వాకాడు: రాజరాజేశ్వరీదేవిగా కామాక్షితాయి అమ్మవారు


వెంకటగిరి: కలివేలమ్మ ఊరేగింపు

శరన్నవరాత్రులను పల్లె, పట్టణాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవార్లు మహిషాసురమర్దని అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు బారులుతీరి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. - న్యూస్‌టుడే బృందం



నాయుడుపేట: మహిషాసురమర్దనిగా దుర్గామల్లేశ్వరి


నాయుడుపేట: ముకాంబికాదేవి

ఇసుక రేవు ప్రతిపాదనలపై పరిశీలన


స్వర్ణముఖినదిని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా

కోట, న్యూస్‌టుడే: కోట మండలం గూడలిలోని స్వర్ణముఖినదిలో ఇసుక రేవు ప్రతిపాదనల క్రమంలో శుక్రవారం సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా సాధ్యాసాధ్యాలపై పరిశీలించారు. గూడలి సమీపంలోని స్వర్ణముఖి నది పరిస్థితులపై ఆరా తీశారు. గనులశాఖ అధికారులు, జరిగే పరిణామాలు, విద్యుత్తుశాఖ అధికారులతో సమీక్షించారు. అనంతరం ఎంత మేరకు ఇసుకను తవ్వుకోవచ్చునో అనే విషయాలను పరిశీలించారు. భూగర్భ జలాలు, ఇతర అంశాలను పరిశీలన చేశారు. ఆయన వెంట గనులశాఖ ఏడీ శ్రీనివాసులు, ఇంజినీర్ శ్రీనివాసరావు, తహసీల్దారు జయజయరావు, ఉపతహసీల్దారు అబ్దుల్లాఖాన్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్యం దుకాణాలకి 200 దరఖాస్తులు

గూడూరుపట్టణం, న్యూస్‌టుడే: గూడూరు పురపాలక సంఘం, చిల్లకూరు పరిధిలో మద్యం దుకాణాలకి 200 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సీఐ కోటమరీశ్వర శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గూడూరు పురపాలక సంఘంలో 12 షాపులకు146 దరఖాస్తులు, చిల్లకూరు మండలంలో 6 దుకాణాలకు 54 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ దరఖాస్తులకు రూ.4కోట్లు వచ్చిందన్నారు.

వెంకటగిరి: మున్సిపాలిటీ పరిధిలో 9 దుకాణాలకు 175 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 214 కు 21, 220 దుకాణానికి 22 చొప్పున, 221 దుకాణానికి 21 దరఖాస్తులు అందాయి. మున్సిపాలిటీలో.. మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 168 దరఖాస్తులు రాగా, బాలాయపల్లి మండలంలోని మూడు దుకాణాలకు 79 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 224 దుకాణానికి ఏకంగా 28, 222కు 26, 225కు 25 దరఖాస్తులు అందాయి. డక్కిలి మండలంలోని మూడు దుకాణాలకు 72 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 225, 226 దుకాణాలకు 25చొప్పున దరఖాస్తులు చేశారు.

'ప్రత్యేక హోదా సాధనలో రాష్ట్ర పాలకులు విఫలం'


సమావేశంలో మాట్లాడుతున్న నారాయణ

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పటికీ పాలకుల పద్ధతులు మారలేదని, ప్రత్యేక హోదా సాధనలో పాలకులు విఫలమయ్యారని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. శుక్రవారం గూడూరులోని ఓ ప్రైవేట్ హోటల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు వైఖరి మారాలని, కేంద్రం ఇచ్చే అరకొర నిధులతో రాష్ట్రాభివృద్ధి సాధ్యపడదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నారని, ఉద్దేశపూర్వకంగా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మద్యం పాలసీ కొత్త సీసాలో పాత సారా అన్న చందంగా ఉందన్నారు. ఎన్నికల ముందు ఇసుక ఉచితంగా అందిస్తామని ఇచ్చిన హామీని వంద రోజులు దాటినా ఎందుకు అమలు చేయలేదని విమర్శించారు. తిరుమల లడ్డూ వివాదంలో దేవుడిని రాజకీయాలకు వాడుకోవడం తగదన్నారు. పవన్‌కల్యాణ్ చేగువేరా సిద్ధాంతాన్ని పక్కన పెట్టి సావర్కర్ సిద్ధాంతాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి సభ్యులు ప్రభాకర్, నియోజకవర్గ కార్యదర్శి శశికుమార్, పట్టణ కార్యదర్శి షేక్ కాలేషా పాల్గొన్నారు.

సీసీరోడ్లు, డ్రైయిన్ల నిర్మాణానికి నిధులు

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో గ్రామ పంచాయతీల్లో సీసీరోడ్లు, మురికినీటి కాల్వల నిర్మాణానికి సరేగా నిధులు విడుదల చేశారు. ఈనెల 14వ తేదీ నుంచి జరిగే పల్లెపండగ కార్యక్రమంలో శంకుస్థాపనలు చేయనున్నారు. అరవపాలెం పంచాయతీకి రూ15 లక్షలు, భీమవరం పంచాయతీలో రూ20 లక్షలు, చిగురుపాడు పంచాయతీలో నాలుగు పనులకు రూ.8 లక్షలు, చిలమత్తూరులో రూ.8లక్షలు, గొట్టిప్రోలు రెండు పనులకు రెండు లక్షలు, కాపులూరు, జువ్వలపాలెం, మర్లపల్లి పంచాయతీలకు ఒక్కొక్క పనికి రూ.5 లక్షల చొప్పున, మేనకూరు పంచాయతీలో నాలుగు పనులకు రూ.22లక్షలు, పుదూరు పంచాయతీలో రెండు పనులకు పది లక్షలు, తిమ్మాజికండ్రిగ పంచాయతీలో రెండు పనులకు పది లక్షలు, విన్నమాల పంచాయతీలో రెండు పనులకు రూ.15 లక్షలు నిధులు విడుదల చేశారు.

ఇసుక తవ్వకాలపై పరిశీలన

పెళ్లకూరు, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం కలవకూరు, పుల్లూరు ప్రాంతాల్లోని ఇసుక రేవుల వద్ద తవ్వకాలపై జిల్లా పూడిక తీత ప్రాంతాలను ఆర్డీవో కిరణ్మయి పరిశీలించారు. శుక్రవారం ఇక్కడ నిల్వలు ఏమేరకు ఉన్నాయి తవ్వకాలు ఎలా చేపట్టాలి అన్న వివరాలపై ఆరా తీశారు. ఆమె వెంట తహసీల్దార్ ద్వారకానాథ్‌రెడ్డి, వీఆర్వో వంశీ తదితరులు ఉన్నారు.

రైలు ప్రమాదం.. నిలిచిన రైళ్లు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్రంలో శుక్రవారం రాత్రి ఆగి ఉన్న గూడ్సు రైలును మైసూరు-దర్భాంగ్ ఎక్స్‌ప్రెస్ ఢీకొంది. దీంతో చెన్నై-నెల్లూరు మధ్య రైల్ల రాకపోకలు ఆగిపోయాయి. ఇందులో చెన్నై నుంచి రావాల్సిన రెండు మెము రైళ్లు, నెల్లూరు నుంచి చెన్నై వెళ్లాల్సిన ప్యాసింజర్, విజయవాడ నుంచి చెన్నైకు వెళ్లాల్సిన జన శతాబ్ది రైళ్ల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
గూడూరు : 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి : 80085 73966
సమయం 10 AM TO 1 PM

న్యూస్‌టుడే, నాయుడుపేట

సమస్య: నాయుడుపేట పిల్లారగుడివీధిలో మురుగునీటి పైపులైను దెబ్బతిని రోడ్డుపైకి నీరు చేరుతుంది. ప్రధాన వీధిలో అపరిశుభ్రతగా ఉంది. వెంటనే బాగు చేయాలి.
- వేణయ్య స్థానికుడు

సమాధానం: రోడ్డుపై దెబ్బతిన్న ప్లాస్టిక్‌పైపు సరిగా అమర్చేలా చర్యలు తీసుకుంటాం.
- ఫజులుల్లా, కమిషనర్, నాయుడుపేట

న్యూస్‌టుడే, నాయుడుపేట

సమస్య: నాయుడుపేట ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు బస్సు ఎక్కే సమయంలో సెల్‌ఫోన్ల చోరీకి గురవుతున్నాయి. పోలీసు సిబ్బంది లేక చోరీలు పెరుగుతున్నాయి. చర్యలు తీసుకోవాలి. **- వెంకటేశ్వర్లు, కార్యదర్శి**

సమాధానం: ఆర్టీసీ బస్టాండులో చోరీల నివారణకు పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తాం.
- బాజి, సీఐ, నాయుడుపేట

స్పందనకు వందనం

వీధి దీపాల ఏర్పాటు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట అగ్రహారపేట ప్రధానవీధిలోని దీపాలను పురపాలక సంఘం సిబ్బంది గురువారం మరమ్మతులు చేశారు. ఈనాడులో 'మేమున్నాం మీతోడు'గాలో బుధవారం ప్రచురితం కావడంతో పుర సిబ్బంది వీధిదీపాలను మరమ్మతులు చేసి వెలిగించారు.

సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతులు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని చెంగాళమ్మ ఆలయానికి వెళ్లే జీఎన్‌టీ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ వెలిగేలా పుర కమిషనర్ కె.చిన్నయ్య చర్యలు చేపట్టారు. శుక్రవారం 'ఈనాడు'లో 'దసరా ఉత్సవాల్లో చిమ్మచీకట్లు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన కమిషనర్ వెంటనే మరమ్మతులు చేయించారు.

ఈనాడు కథనానికి స్పందన

పిచ్చిమొక్కల తొలగింపు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: మండలంలోని సర్వారెడ్డికండ్రిగలో కుంభయ్య గారి చెరువునకు వెళ్లే దారిలో విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేసిన స్తంభం నేలవాలేందుకు సిద్ధంగా ఉండటంతోపాటు దాని చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగాయి. సింగిల్ ఫేజ్ నియంత్రికను పిచ్చి మొక్కలు కమ్మేశాయి. వీటిపై 'ఈనాడు'లో గురువారం 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన కథనం ప్రచురితమైంది. వెంటనే డిస్కం సిబ్బంది పిచ్చి మొక్కలు తొలగించేశారు.

అపాచీలో మహిళా కార్మికురాలి హత్య


వనజ(పాతచిత్రం)

తడ, న్యూస్‌టుడే: అపాచీ పరిశ్రమలో మహిళా కార్మికురాలు హత్యకు గురైంది. శుక్రవారం తడ మండలం మాంబట్టుటో ఈ దారుణం చోటు చేసుకుంది. విధుల్లో ఉన్న కార్మికురాలు గొంజి వనజ(28)ను అదే పరిశ్రమలో పని చేస్తున్న మీజూరు సురేష్ కత్తితో పొడిచి హత్య చేశాడు. వీరిద్దరిదీ చిట్టమూరు మండలం కుమ్మరిపాలెం. గొంజి వనజ భర్త వెంకటాద్రి వీరితోపాటే ఇదే పరిశ్రమలో పని చేస్తున్నారు. శుక్రవారం వీరందరూ పనులకు వచ్చారు. కొన్నాళ్ల నుంచి వనజను సురేష్ వేధిస్తున్నాడు. ఈ విషయమై ముగ్గురి మధ్య శుక్రవారం వివాదం చోటుచేసుకుంది. సాయంత్రం నాలుగు గంటల సమయంలో కె ప్లాంట్‌లో పని చేస్తున్న మీజూరు సురేష్ లెదర్ కోసే కత్తితో డి ప్లాంట్‌లోకి వచ్చి వనజను వెనుక నుంచి మెడపై మూడుసార్లు పొడిచాడు. తీవ్ర రక్తస్రావమైన ఆమె అక్కడికక్కడే కుప్పకూలింది. సహచర కార్మికులు ఆమెను అపాచీ అంబులెన్స్‌లో సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆమె మృతి చెందినట్లు నిర్ధారించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. హత్యకు పాల్పడ్డ సురేష్‌ను స్థానిక పరిశ్రమ సెక్యూరిటీ సిబ్బంది తడ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తడ ఎస్సై కొండప్పనాయుడు తెలిపారు.

కన్నతల్లిని హతమార్చిన కసాయి


సుశీలమ్మ (పాతచిత్రం)

చిల్లకూరు, న్యూస్‌టుడే: నవమాసాలు మోసి.. పురిటి నొప్పులు భరించి.. కడుపు చించుకొని జన్మనిచ్చిన తల్లికి కొడుకే కాలయముడయ్యాడు. కన్న తల్లిని కత్తితో నరికి అతి కిరాతకంగా హతమార్చిన ఉదంతం చిల్లకూరు మండలం కమ్మవారిపాలెంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన నక్కా సుశీలమ్మ(47), సురేష్ దంపతులకు ఇద్దరు సంతానం. మనోజ్(22) పెద్దవాడు కాగా, కుమార్తె చిన్నది. ప్రైవేటు దుకాణాల్లో పనిచేస్తుండటంతో ఏడాది కిందట తల్లిదండ్రులు కుమారుడికి బైక్ కొనిచ్చారు. కొంతకాలానికే దాన్ని దొంగలు అపహరించుకెళ్లారు. అప్పటి నుంచి కొత్తది తీసివ్వాలని ఇంట్లో ఒత్తిడి చేసేవాడు. వారి ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రం కావడంతో బిడ్డకు సర్దిచెప్పి నెట్టుకొస్తున్నారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై పనులకెళ్లడం మానేశాడు. మద్యానికి బానిసయ్యాడు. చెడు స్నేహాలు చేసి జులాయిగా తిరుగుతుండటంతో తల్లిదండ్రులు అందరి ఎదుట మందలించారు. దీన్ని జీర్ణించుకోలేని మనోజ్ కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి తల్లి సుశీలమ్మ ఇంట్లో భోజనం చేస్తుండగా, తండ్రి పక్కనే మంచంపై పడుకుని టీవీ చూస్తున్నారు. అంతలోనే ఇంటికి వెళ్లిన మనోజ్ కోపోద్రిక్తుడై కత్తితో తల్లి తలపై నరికాడు. కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం తొలుత గూడూరులోని ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఘటనాస్థలాన్ని ఎస్సై సురేష్‌బాబు పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

మహిషాసురమర్దని.. రమ్యకపర్దిని


నేంద్రగుంటలో మహిసాసుర మర్దనిగా శ్రీమూలస్థాన యల్లమ్మ


తిరుపతి(గ్రామీణ): చెంచులక్ష్మికాలనీలో..


తిరుపతి(గ్రామీణ): ఎల్ఎస్‌నగర్‌లో శక్తిచాముండేశ్వరిదేవి


రామచంద్రాపురంలో...


విశేష అలంకరణలో తిరుపతి తాతాయ్యగుంట గంగమ్మ


చంద్రగిరి: వ్యాఘ్ర వాహనంపై దుర్గాదేవిగా శ్రీమిట్టగంగమ్మతల్లి

పాకాల, న్యూస్‌టుడే: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నేంద్రగుంటలో శ్రీమూలస్థాన యల్లమ్మ తల్లి శుక్రవారం మహిసాసుర మర్దని అలంకారంలో పూజలందుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. **చంద్రగిరి:** పూతలతేరుపై శ్రీదుర్గాదేవి స్వరూపంతో శ్రీమూలస్థాన ఎల్లమ్మ, వ్యాఘ్రవాహనంపై శ్రీదుర్గాదేవి అంకరణలతో శ్రీమిట్టగంగమ్మతల్లి పట్టణ ప్రధాన వీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉత్సవ ఉభయ దాతలను ఆలయ ఛైర్మన్ మొక్కల చంద్రశేఖర్‌రెడ్డి ఘనంగా సత్కరించారు. **తిరుపతి (బైరాగిపట్టెడ):** తాతయ్యగుంట గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు మహిషాసుర మర్దనిగా దర్శనమిచ్చారు. శనివారం నగరంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో జయకుమార్ తెలిపారు. **తిరుపతి(గ్రామీణ):** చెంచులక్ష్మికాలనీలోని మూలస్థాన ఎల్లమ్మ, ఎల్ఎస్‌నగర్ వద్ద ఉన్న శక్తిచాముండేశ్వరి దేవి మహిషాసుర మర్దనిగా భక్తులకు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం శక్తిచాముండేశ్వరి ఆలయం వద్ద అన్నదానం చేశారు. బిరుదాల భాస్కర్‌రెడ్డి, బిరుదాల సిద్దారెడ్డి, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. **రామచంద్రాపురం:** మండలంలోని రాయలచెరువుపేటలో గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి గ్రామస్థులు విశేష పూజలు చేశారు. రాయలచెరువు సమీపంలో వెలసిన శ్రీశక్తి పీఠంలో పీఠాధిపతి రమ్యానంద భారతి మహాస్వామికి పుష్పాలతో శ్రీశక్తి పూజను నిర్వహించారు. సి.కాళేపల్లి పంచాయతీ గొల్లపల్లిలో ఏకవీర సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రతాప్‌స్వామి స్థాపించిన సురభి గోశాల్లో దుర్గాదేవి అమ్మవారిని శ్రీమహిషాసుర మర్దనిగా అలంకరించారు.

సారె సమర్పణ.. తిరుపతి (గ్రామీణ): తుమ్మలగుంటలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఎల్ఎస్ నగర్‌వద్ద ఉన్న శక్తిచాముండేశ్వరికి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సారె సమర్పించారు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జగన్మాత దుర్గమ్మకు తితిదే తరఫున పట్టువస్త్రాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: దసరా వేడుకలను పురస్కరించుకొని విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు తితిదే తరఫున పట్టు వస్త్రాలను శుక్రవారం సమర్పించారు. తితిదే ఈవో శ్యామలరావు నేతృత్వంలో పట్టువస్త్రాలు తీసుకొచ్చిన బృందానికి దుర్గగుడి ఈవో రామారావు, వైదిక కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మేళతాళాలతో సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలను శిరస్సుపై పెట్టుకుని రాగా దేవస్థానం వైదిక కమిటీ సభ్యులు వాటిని స్వీకరించారు. అమ్మవారికి ప్రత్యేక పూజ చేయించిన అనంతరం బృంద సభ్యులకు వేదపండితులు ఆశీర్వచనం చేశారు. డిప్యూటీ ఈవో రత్నరాజు, వైదిక కమిటీ సభ్యులు శ్రీనివాసశాస్త్రి వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.


తితిదే నుంచి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న బృందానికి స్వాగతం పలుకుతున్న ఈవో రామారావు, డిప్యూటీ ఈవో రత్నరాజు

ఒక మద్యం దుకాణానికి సరాసరి 17 దరఖాస్తులు

తిరుపతి(నేరవిభాగం): మద్యం దుకాణాలకు దరఖాస్తుల గడువు శుక్రవారం ముగిసింది. చివరి రోజు రాత్రి 8.30 గంటల వరకు 3,772 దరఖాస్తులు 227 దుకాణాలకు దాఖలయ్యాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో డీడీలు అందజేసేందుకు క్యూలో నిలబడ్డారు. దాదాపు మరో 200 మంది వరకు ఉన్నారు. దరఖాస్తులు 4 వేల వరకు దాఖలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. చివరి రోజు మాత్రం రాత్రి సమయానికి మేరకు 1,114 దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు ఒక్కో దుకాణానికి సరాసరి 17 దరఖాస్తులు అందాయి. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా చివరి రెండో స్థానంలో నిలిచింది. దరఖాస్తుల ద్వారా సుమారు రూ. 80 కోట్ల రాబడి అందింది. ఈ నెల 14న తేదీ స్థానిక శిల్పారామంలో లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగమల్లేశ్వరరెడ్డి, ఏఈఎస్ వాసుదేవ చౌదరి పేర్కొన్నారు.

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి ఎక్సైజ్ పరిధిలోని చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు, యర్రావారిపాలెం మండలాల్లో 17 మద్యం దుకాణాలకు మొత్తం 161 దరఖాస్తులు అందాయని సీఐ కేవీఎస్ ఫణీంద్ర తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. చంద్రగిరి 84, పాకాల 28, చిన్నగొట్టిగల్లు 28, యర్రావారిపాలెం 21 చొప్పున దరఖాస్తులు వచ్చాయన్నారు. 14న లాటరీ విధానంలో లైసెన్సులు ఖరారు చేయనున్నట్లు చెప్పారు. 16 నుంచి నూతన మద్యం దుకాణాలు ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సైలు సుధాకర్‌రావు, గిరి, సిబ్బంది పాల్గొన్నారు.


బేబీ కిట్లు అందజేస్తున్న దృశ్యం

బేబీ కిట్ల పంపిణీ

తిరుపతి(వైద్యవిభాగం): తిరుపతి ప్రసూతి ప్రభుత్వ ఆస్పత్రిలో గురు, శుక్రవారం పుట్టిన ఆడబిడ్డలకు బేబీ కిట్లు అందజేశారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం పంపిణీ చేశారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శివశంకర్, పీడీ జయలక్ష్మి మాట్లాడుతూ.. ఆడ పిల్లలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

చంద్రగిరి, న్యూస్‌టుడే: పిచ్చినాయుడుపల్లి పంచాయతీ గొల్వావాని కాలువ సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని సుమారు 30 ఏళ్ల గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. శవపరీక్షల నిమిత్తం మృతదేహాన్ని ఎస్వీ వైద్యకళాశాలకు తరలించి.. ఎస్సై రవీంద్రనాథ్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చోరీ కేసులో అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: చోరీ కేసులో అంతర్రాష్ట్ర దొంగను అరెస్టు చేసినట్లు మదనపల్లె రూరల్ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం కొత్తవారిపల్లె పంచాయతీ పూలవాండ్లపల్లెకు చెందిన రెడ్డిమోహన్ ఇంట్లో ఈ ఏడాది సెప్టెంబరు 26న గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి 8 గ్రాముల బంగారు, రూ. 17 వేల నగదు చోరీ చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. విచారణ ప్రారంభించి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం తట్టివారిపల్లె వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా అతను అనంతపురం రూరల్ మన్నాల గ్రామానికి చెందిన జె.పుల్లనాయుడుగా గుర్తించారు. అతను ప్రస్తుతం తిరుపతిలోని తీర్థకట్ట వీధిలో ఉంటున్నాడని తెలిపారు. ఇతను మదనపల్లెలోని వివిధ ప్రాంతాల్లో దొంగతనాలు చేశాడని, ఇతని వద్ద నుంచి రూ.1.50లక్షల విలువైన 30 గ్రాముల బంగారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఇతనిపై ఇది వరకే కర్నూలు, ఆత్మకూరు, ప్రొద్దుటూరు, మార్కాపురం, డోన్, బళ్లారి, తెలంగాణ రాష్ట్రంలోని పలు చోట్ల నేరాలకు పాల్పడ్డాడని, 17 కేసులు ఉన్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని రిమాండుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

మినీ కంటైనర్ ఇంజిన్‌లో మంటలు

పాకాల, న్యూస్‌టుడే: చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిపై దామలచెరువు పంచాయతీ పత్తిపాటివారిపల్లి వద్ద శుక్రవారం తెల్లవారుజామున మినీ కంటైనర్ ఇంజిన్‌లో మంటలు చెలరేగి ఇంజిన్ పూర్తిగా దగ్ధమైంది. బెంగుళూరు నుంచి షామియానా సామగ్రితో విజయవాడ వెళుతున్న వాహనంలో శబ్దంతో పాటు మంటలు చెలరేగాయి. డ్రైవర్ మాంతోష్ వాహనంలోంచి కిందికి దూకి నీటితో మంటలను ఆర్పేందుకు యత్నించాడు. అగ్నిమాపక శాఖకు సమాచారమివ్వడంతో వారు వచ్చి మంటలను అదుపు చేశారు.

youthpage@eenadu.in

ఈతరం

పండగ వేళ.. స్టైల్ దండిగా!



కుర్రకారంటే.. సొగసరులు, సోగ్గాళ్లు... వాళ్ల స్టైల్‌కి మరిన్ని మెరుపులద్దే సందర్భాలు వచ్చేశాయి! కాకపోతే ఈసారి సంప్రదాయంతో చెలరేగిపోవాలి. ఇప్పుడు చెప్పబోతున్నది దసరా, దీపావళి గురించి అని మీకీపాటికే అర్థమై ఉంటుందిగా! చక్కనమ్మలూ, చక్కనయ్యలూ.. అయితే పదండి.. ఈ పండగల వేళ ఎలా మెరిసిపోవాలో తెలుసుకుందాం..

పండగని శ్రద్ధగా జరిపించేది పెద్దలైతే.. సందడి మాత్రం యూత్‌దే. ఆధునికతకు అంబాసిడర్‌లు అయిన జనరేషన్ జడ్ ఆ వేళ మాత్రం బుద్ధిమంతుల్లా సంప్రదాయ దుస్తుల్లో ఒదిగిపోతారు. అమ్మాయిలు పట్టు పావడాలు, చీరకట్టులో ముస్తాబైతే.. అబ్బాయిలు పంచెకట్టుకి జై కొడుతుంటారు. మరి ఈసారి దసరా, దీపావళికి డబుల్ ధమాకాలా వెలిగిపోవాలంటే ఈ సొగసు సూత్రాలు పాటించాల్సిందే.

అమ్మాయిలు సంప్రదాయంగా..

టీనేజీ, కాలేజీ అమ్మాయిల నుంచి ప్రౌఢల వరకు పండగ వేళ ఆ కళ ఉట్టి పడటానికి పట్టుచీరలకే ఓటేస్తుంటారు. ఆ పట్టులో వాళ్లు కోరినన్ని రకాలు ఉండనే ఉంటాయి. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు.. ఇలాంటి వర్ణాల చీరలకు జతగా క్లాసిక్ రవికెలు ధరించి, వాటికి తగ్గట్టుగా ఆభరణాలు వేసుకుంటే మహాలక్ష్మిలా

ఈ సమయంలో క్రిస్ప్, ఫ్లేర్డ్, గౌనులా పొడవాటివి ధరిస్తే అందంగా, హుందాగా ఉంటాయి. వీటికి జతగా పలాజో ప్యాంట్లు, రంగురంగుల దుపట్టాలు వేశారంటే పండగని ఒంటికి చుట్టుకున్నట్టే ఉంటుంది. సందడితో పండగకి వన్నె తెచ్చే పడుచు ప్రాయులకు లెహెంగా, చోళీ మంచి ఎంపిక. అచ్చ తెలుగు అమ్మాయిలకైతే లంగా, ఓణీలు ఫేవరిట్. అందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే సంప్రదాయ సింగారంలా ఉంటాయి. మరింత రిచ్‌గా కనిపించాలనుకుంటే గాగ్రా చోళీలు ఎంచుకోవచ్చు. ఈ స్టైల్ దుస్తులతోపాటు ముత్యాల హారాలు, వరుసల నెక్లెస్‌లు, స్టేట్‌మెంట్ చెవిరింగులు, పెద్ద పరిమాణంలో ఉండే కఫ్‌లు, దండ కడియాలు ధరిస్తే

మెరిసిపోవడం ఖాయం. సౌకర్యంగా ఉండాలి.. స్టైల్‌గా కనిపించాలి.. సంప్రదాయం అనిపించుకోవాలి అని భావించే చక్కనమ్మలు అనార్కలీ సూట్‌కి ఓటేయొచ్చు. వీటికి కాస్త ఎంబ్రాయిడరీ తళుకులు అద్దితే పండగవేళ అందరి చూపూ మీపైనే పడుతుంది. అందులోనూ ఎరుపు, ఆరెంజ్, రాయల్ బ్లూ రంగులైతే మరింత హుందాగా ఉంటాయి. అన్నట్టు ఈ స్టైల్‌కి జుంకాలు పెట్టుకుంటే కాంబినేషన్ అదిరిపోతుంది. సంప్రదాయం, సౌకర్యం రెండూ ఉండాలి అని భావించే భామలు కుర్తాలు ఎంచుకోవచ్చు.



సొగసులకు నిండుదనం వస్తుంది.

అబ్బాయిల రాజసం..

అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలకు ఫెస్టివల్ వార్డ్‌రోబ్‌ని రకరకాల స్టైల్స్‌తో నింపేయడానికి అవకాశం తక్కువే. అయినా ఉన్నవాటితో ప్రయోగాలు చేస్తూ ఎంచక్కా 'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా..' అంటూ పాడుకోవచ్చు. పండగ అనగానే ప్రతి కుర్రాడికీ గుర్తొచ్చేది కుర్తా పైజమాలే. వీటిపై నెహ్రూ కోట్ ధరించారంటే దీపావళి మతాబులా వెలిగిపోవచ్చు. పైగా ఇవి సంప్రదాయానికి ప్రతీక. ధోతీ ప్యాంట్లు సైతం పండగలు, శుభకార్యాల్లో మగానుభావుల ఎంపికలో ముందుంటున్నాయి. టీనేజీ కుర్రాళ్ల నుంచి మధ్య వయస్కులదాకా ఎవరైనా వీటితో ముస్తాబు కావచ్చు. సాధారణంగా పెళ్లిళ్లలో ఎక్కువగా ధరించే షేర్వాణీలను ఈ దసరా, దీపావళికి కూడా వేసుకుంటే రాజసం ఉట్టిపడుతుంది. ఇందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే మరింత రిచ్‌గా కనిపిస్తాయి. వీటికి జతగా లేత రంగు బాటమ్‌వేర్ ధరించారంటే ఆకర్షణ రెట్టింపవుతుంది. ఫ్యాబ్రిక్ విషయానికొస్తే అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా.. ఎవరైనా సిల్క్, కాటన్, చిఫాన్, జార్జెట్‌ని ట్రై చేయొచ్చు. కొట్టొచ్చినట్టు కనిపించాలంటే మాత్రం ముదురు వర్ణాలను ఎంచుకొమ్మని ఫ్యాషన్ గురూలు చెబుతున్నారు.

ప్రయోగాలకు బోలెడు అవకాశాలు

దసరా, దీపావళి పండగలంటే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఈ సమయంలోనూ స్టైల్‌తో ఎన్నో ప్రయోగాలు చేయొచ్చు. సిల్క్, ఖాదీ, కలంకారీ, చేనేత కాటన్ ఫ్యాబ్రిక్ అనువుగా ఉంటాయి. వీటితో సౌకర్యం, హుందాతనం రెండూనూ. రెడ్, పికాక్ బ్లూ/గ్రీన్, రాయల్ బ్లూ రంగులు సొగసుల్ని ద్విగుణీకృతం చేస్తాయి. అమ్మాయిలకు పట్టు చీరలు, కుర్తీలు ఎవర్‌గ్రీన్ స్టైల్. ధోతీ లుక్, లాంగ్ కుర్తాలు లేదా కుర్తాలకు జతగా మోజరీలను అబ్బాయిలు వేసుకోవచ్చు. మెటల్ లేదా లెదర్ స్ట్రాప్ వాచీలు ధరిస్తే హుందాగా కనిపిస్తారు.

– షణ్మిత, ఫ్యాషన్ డిజైనర్

థియేటర్‌లో.. హీరోల్లా..!

హీరో తెరపై విలన్‌తో ఫైటింగ్ చేస్తుంటే.. మనమే ఆతన్ని చితక్కొడుతున్నట్టు ఫీల్. ఎగిరెగిరి పడతాం. హీరోయిన్‌తో డ్యూయెట్ పాడుతుంటే.. ఆ స్థానంలో మనల్ని ఊహించుకొని మెలికలు తిరిగిపోతుంటాం. ఈలలు, చప్పట్లు.. అబ్బో మనం ప్రేక్షకుడు అన్న సంగతి మర్చిపోయి థియేటర్‌లోనే నవరసాలూ పండిస్తాం. సినిమాలో హీరో తన పాత్రలో లీనం అవుతాడో, లేదో తెలియదుగానీ ప్రేక్షకులమైతే అన్నీ రక్తి కట్టిస్తాం. అంతవరకు ఓకే అది శ్రుతి మించితేనే వస్తుంది చిక్కంతా. అలా జరిగినప్పుడు 'మేం సినిమా చూడాలా.. మీ చిందుల్ని వీక్షించాలా' అని చిరాకు పడుతుంటారు మిగతా ప్రేక్షకులు. అందుకే మన బావావేశం ఇతరుల ఆక్రోశానికి గురి కాకుండా ఉండాలంటే 'థియేటర్ ఎటికెట్' పాటించాలి. అంటే 'రేసుగుర్రం' సినిమాలో శ్రుతి హాసన్‌లా భావోద్వేగాలను మనసులోనే అణుచుకోమ్మని కాదుగానీ.. చుట్టు పదంమంది ఉన్నారని గుర్తుంచుకొని, వాళ్ల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకొని ప్రవర్తిస్తే చాలు. హాలులో లైట్లు ఆర్పేసినా, టైటిల్స్ మొదలైనా.. కొందరు పక్కవాళ్లతో ముచ్చట్లు ఆపరు. ఇంకొందరైతే శుభం కార్డు పడ్డా.. ఆ కబుర్లకు ఎండ్ కార్డు వేయరు. ఆ మాత్రం దానికి థియేటర్‌దాకా వెళ్లడం ఎందుకు? జోరీగలా పక్కవాళ్లకు ఇబ్బంది కలిగించడం ఎందుకు?



ఇంతేనా.. ముందు సీట్లపై కాళ్లు పెట్టడం, సెల్‌ఫోన్లో పెద్దగా మాట్లాడటం, పదేపదే లేచి అటూఇటూ తిరగడం.. వీటినే హీరోయిజంగా భావిస్తుంటారు కొందరు. తిన్నా, మాట్లాడినా అతి శబ్దమే ఇంకొందరు. 'పక్కవాళ్లకే ఇబ్బంది కలుగుతుందనే కామన్‌సెన్స్ కూడా ఉండదు' అని ఎంతమంది అనుకుంటారో! 'ఈ చేష్టలు కేవలం సినిమా చూడటమే కాదు. సమాజం పట్ల మనకున్న దృక్పథాన్ని తెలియజేస్తుంది' అంటారు మానసిక నిపుణులు. ఇతరుల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకోలేకపోవడం, భావోద్వేగాలపై నియంత్రణ లేకపోవడం ఈ తరహా ప్రవర్తనకు కారణం అవుతుంటుందట. సమయానికి థియేటర్‌కి చేరుకోవడం, సెల్‌ఫోన్ మ్యూట్‌లో పెట్టుకోవడం, సినిమా ఆడుతున్న సమయంలో మాట్లాడకపోవడం, చాటింగ్ చేయకపోవడం, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.. ఇవి పాటిస్తే మీకే కాదు.. పక్కవాళ్లకీ సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది.

ఈఫిల్ టవరే.. భాగస్వామి!



'మనుషులు అర్థం చేసుకోవడానికి మాది మామూలు ప్రేమ కాదు.. అగ్నిలాగ స్వచ్ఛమైనది...' అంటున్నారు కొందరు. అలాగని ఆ ప్రేమను గుండెల్లోనే దాచుకోలేదు. ఇష్టపూర్వకంగా పెళ్లి ఒప్పుకున్నారు. ఇంతకీ వాళ్లు ఎవర్ని ప్రేమించారో? ఎలా పెళ్లాడారో తెలుసుకుంటే ఆశ్చర్యపోవడం ఖాయం.

● ఎరికా లాబ్రీ అనే అమ్మడు పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ని పెళ్లాడింది. పెళ్లికూతురిలా ముస్తాబై వచ్చి, తన మనసైన టవర్‌లోని ఒక ఇనుప దిమ్మెకు చుట్టి సంప్రదాయబద్ధంగా పెళ్లాడింది. ఆ తర్వాత గాఢంగా ఓ ముద్దు కూడా పెట్టేసింది.

● ఆరోన్ చెర్వెనాక్ తన ఐఫోన్ వెనక వైపు ఒక బంగారు ఉంగరాన్ని అతికించి, దాన్ని తన వేలికి తొడుక్కొని పెళ్లి అయ్యిందనిపించాడు.

● మీర్వెన్ రోచా మోరాస్ అనే సుందరాంగి ఒక అందగాడి బొమ్మని వివాహం చేసుకుంది. 'ప్రాణం లేని బొమ్మకి మనుషుల్లా మోసం చేయడం తెలియదు. అందుకే దాన్ని నా భాగస్వామిగా చేసుకుంటున్నా' అంది. ఆ బొమ్మకి తన గుండెల్లోనే కాదు.. పడకగదిలోనూ స్థానం ఇచ్చింది రోచా.

● ఒక చెట్టుని పెళ్లికూతురిలా ముస్తాబు చేసి, బ్యాండు మేళంతో వేడుక చేస్తూ మరీ పెళ్లాడాడు రిచర్డ్ టోరెస్. చెట్టు కన్నా నిస్వార్థంగా తనకేదీ కనిపించలేదని అలా చేశాడట.

మట్టి వాసన.. మళ్లీ చూద్దామా?

ఎప్పుడెప్పుడు వీకెండ్ వస్తుందా.. ఎప్పుడెప్పుడు సెలవులు దొరుకుతాయా అని ఉద్యోగులు, కాలేజీ కుర్రోళ్లు ఎదురుచూస్తుంటారు. ఒకేలాంటివి కాకుండా విభిన్నంగా ఉండేలా కొత్త కొత్త ప్రదేశాల కోసం నెట్టింట జల్లెడ పడుతుంటారు. ఆ కోవలో తాజాగా యూత్ ఫేవరిట్ డెస్టినేషన్‌గా మారింది అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సమీపంలోని 'దేశీయ ఎకో రిసార్ట్'. ఇది పూర్తిగా మట్టితో నిర్మించి, అలికిన గుమ్మాలతో కళకళలాడే చిన్ని చిన్ని నివాసాల సముదాయం. మన్యం వచ్చే పర్యాటకులకు అక్కడి సాధారణ జీవన విధానాన్ని రుచి చూపించాలనే ఆలోచనతో పూరీకి చెందిన యుగభ్రత్‌కర్ దీనికి రూపమిచ్చారు. ఈ రిసార్టులోకి అడుగుపెట్టగానే మట్టివాసనలు



మనకు పాత రోజులను గుర్తుచేస్తాయి. పిజ్జాలు, బర్గర్ల వంటి జంక్ ఫుడ్ కాకుండా సేంద్రియ కూరగాయలు, ధాన్యాలతో చేసిన ఆరోగ్యకరమైన భోజనం రారమ్మంటూ ఊరిస్తుంది. అంతేకాదు.. చుట్టుపక్కల గ్రామాల చిన్నారులకు పర్యాటకులతో వివిధ అంశాలపై శిక్షణ కూడా ఇప్పిస్తుంటారు. ఇలా విభిన్నమైన అనుభూతిని పంచుతూ హైదరాబాద్, పుణె తదితర నగరాల నుంచి యువతను ఆకర్షిస్తోంది.

– ఉదయ్, ముంచంగిపుట్టు గ్రామీణం

'సాఫ్ట్'గా పక్కన పెట్టేస్తున్నారు..

ఓ చేతిలో కూల్‌డ్రింక్, మరో చేతిలో పిజ్జా లేదా బర్గర్, ఆపై ఆధునిక వస్త్రధారణ.. ఇవీ జనరేషన్ జడ్, మిలీనియల్స్ ఆనవాళ్లు. కానీ జంక్‌ఫుడ్, శీతలపానీయాల వాడకాన్ని గణనీయంగా తగ్గిస్తోంది ఇప్పటి యూత్. ఇది 'మింటెల్' అనే సంస్థ చేసిన అధ్యయనంలో తేలిన వాస్తవం. ఈతరం కుర్రకారులో 34 శాతం మంది మెరుగైన జీవనశైలి కోసం సాఫ్ట్‌డ్రింక్స్‌ని పక్కన పెట్టేస్తున్నారట. దాంతో వాటి అమ్మకాలు భారీగా తగ్గిపోతున్నాయి. చేసేదేం లేక ఆఫ్ సీజన్‌లో శీతల పానీయాల సంస్థలు ఎన్నో రాయితీలు ప్రకటిస్తున్నాయి. ఈ కాలం, ఆ కాలం అని తేడా లేకుండా అన్నికాలాల్లో దుమ్ము రేపే అమ్మకాలు కేవలం వేసవిలోనే ఫర్వాలేదన్నట్టుగా ఉంటున్నాయి. 'యువతలో ఎందుకీ మార్పు?' అంటే వాళ్లకి ఆరోగ్య స్పృహ పెరగడమే కారణం. యాడెడ్ షుగర్స్ పదార్థాలు, కూల్‌డ్రింక్స్ వాడకంతో ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, ఇన్సులిన్



రెసిస్టెన్స్, గుండెజబ్బుల అవకాశం ఎక్కువ కావడంతో వాటిని పక్కన పెడుతున్నామని ఈ సర్వేలో యువత స్పష్టం చేశారు. ఆరోగ్య చిట్కాలు, మెరుగైన జీవనశైలి సూత్రాలు చెప్పే ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం కొంతమేర ప్రభావం చూపిస్తున్నారు. దీనికితోడు సాఫ్ట్‌డ్రింక్స్‌కి ప్రత్యామ్నాయాలుగా కొన్ని రెస్టరంట్లు అల్లం ద్రావణం, టానిక్ వాటర్‌లాంటివి అందుబాటులో ఉంచుతున్నాయి. వెరసి, సాఫ్ట్‌డ్రింక్స్‌కి కుర్రజనం సాఫ్ట్‌గా దూరమవుతోంది.

భక్తిభావం పంచి.. ఆధ్యాత్మికత రంగరించి..


దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుమలలో తితిదే ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక, సంగీత కార్యక్రమాలు భక్తి భావాన్ని పంచాయి. స్థానిక నాదనీరాజనం వేదికపై వేణుగోపాల్ బృందం మంగళ ధ్వని, హైదరాబాద్‌కు చెందిన ఆచార్య రంగ రామానుజాచార్యులు 'వేదం-పురుషార్థాలు' అనే అంశంపై ఉపన్యసించారు. మోహన్‌కృష్ణ బృందం భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించింది. ఆస్థాన మండపంలో తిరుపతికి చెందిన కామాక్షి బృందం విష్ణు సహస్రనామ పారాయణం, ఎస్వీ సంగీత, నృత్య కళాశాల అధ్యాపకులు శైలజ బృందం భక్తి సంగీతం, ఢిల్లీ కుమార్, మంజుల బృందం అన్నమయ్య సంకీర్తనల ఆలాపన, శ్రీనివాసరావు బృందం హరికథ గానం చేశారు.

అలరించిన కళా నృత్యాలు

అశ్వ వాహన సేవలో కళానృత్యాలు అలరించాయి. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన 20 బృందాలు, 528 మంది కళాకారులు తమ కళానైపుణ్యం ప్రదర్శించారు. ముఖ్యంగా మట్కి, బంగ్రా కళానృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి.



64 వేల మందికి జియోట్యాగింగ్

తిరుమల: శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చిన్నపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు తప్పిపోకుండా పోలీసుల జియోట్యాగింగ్ కొనసాగుతోంది. శుక్రవారం వరకు 64,332 వేల మంది మంది పిల్లలకు జియోట్యాగింగ్ చేసినట్లు ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక పోలీస్ కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జి, అదనపు ఎస్పీ సౌజన్య ఆధ్వర్యంలోని బృందం సభ్యులు తప్పిపోయిన ముగ్గురు చిన్నారులు, ఆరుగురు వృద్ధులను చైల్డ్ ట్యాగింగ్ ద్వారా గుర్తించి కుటుంబసభ్యులకు అప్పగించారు. బ్రహ్మోత్సవాల్లో ఇప్పటివరకు 22 మందిని ఇలా అప్పగించామని తెలిపారు. కంట్రోల్ రూమ్ ఇన్‌ఛార్జి, సభ్యులు సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు స్వప్న, కృష్ణపావనిలను అభినందించారు.


చిన్నారి కుటుంబ సభ్యులతో ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు, అదనపు ఎస్పీ సౌజన్య, సిబ్బంది

అశ్వ వాహనసేవలో

హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి అశ్వ వాహన సేవలో కుటుంబసభ్యులతో కలిసి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. వాహనం ఎదుట కళా ప్రదర్శనలను తిలకించారు.


కుటుంబసభ్యులతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి


అశ్వ వాహన సేవలో

ప్రముఖులు



తిరుమల, న్యూస్‌టుడే: అశ్వవాహన సేవలో ప్రముఖ నటుడు బాలకృష్ణ సతీమణి వసుంధర దేవి, మాజీ ఐఏఎస్ అధికారి కె.లక్ష్మీనారాయణ, కలెక్టర్ వెంకటేశ్వర్, మాజీ ఎంపీ చింతా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

⏮ వాహన సేవలో సినీనటుడు బాలకృష్ణ సతీమణి వసుంధర ⏭ కలెక్టర్ వెంకటేశ్వర్ దంపతులు



పుష్కరిణి వద్ద ఈవో తనిఖీ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి బ్రహ్మోత్సవాల ఆఖరి ఘట్టమైన చక్రస్నానం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అధికారులను తితిదే ఈవో జె.శ్యామలరావు ఆదేశించారు. చక్రస్నాన ఏర్పాట్లపై తితిదే అధికారులతో శుక్రవారం స్థానిక ఆస్థాన మండపంలో ఆయన సమావేశమయ్యారు. అనంతరం ఈవో అధికారులతో కలిసి చక్రస్నానం ఏర్పాట్లపై పుష్కరిణి వద్ద తనిఖీలు చేశారు. కార్యక్రమంలో అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వీరబ్రహ్మం, సీవీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

తిరుపతి	: 80080 20003
చంద్రగిరి	: 80085 74561
పాకాల	: 80085 74563

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే:

సమస్య: భాకరాపేట బీసీ కాలనీలో వీధి దీపం వెలగడం లేదు. చాలా అవస్థ పడుతున్నాం. **-స్థానికులు**

సమాధానం: పరిశీలించి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. **-రామ్మోహన్, పంచాయతీ కార్యదర్శి**

చంద్రగిరి, న్యూస్‌టుడే:

సమస్య: పంచాయతీలోని పలు వీధుల్లో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండి ఉన్నాయి. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. **-గోపీకృష్ణ, చంద్రగిరి**

సమాధానం: వెంటనే కాలువల్లో పూడిక తీయిస్తాం. పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **-మహేశ్వరయ్య, పంచాయతీ ఈవో**

వర్షపు నీరు తొలగింపు

స్పందనకు వందనం

తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని గాంధీపురం పంచాయతీలోని శ్రీనగర్‌కాలనీలోని రోడ్డుపై నిలిచిన వర్షపు నీటిని పారిశుద్ధ్య సిబ్బంది తొలగించారు. గురువారం 'ఈనాడు'లో వార్త వెలువడగా పంచాయతీ కార్యదర్శి విజయనిర్మల ఈ మేరకు స్పందించారు.

కన్నతల్లిని హతమార్చిన కసాయి


సుశీలమ్మ (పాతచిత్రం)

చిల్లకూరు, న్యూస్‌టుడే: నవమాసాలు మోసి.. పురిటి నొప్పులు భరించి.. కడుపు చించుకొని జన్మనిచ్చిన తల్లికి కొడుకే కాలయముడయ్యాడు. కన్న తల్లిని కత్తితో నరికి అతి కిరాతకంగా హతమార్చిన ఉదంతం తిరుపతి జిల్లా చిల్లకూరు మండలం కమ్మవారిపాలెంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన నక్కా సుశీలమ్మ(47), సురేష్ దంపతులకు ఇద్దరు సంతానం. మనోజ్(22) పెద్దవాడు కాగా, కుమార్తె చిన్నది. ప్రైవేటు దుకాణాల్లో పనిచేస్తుండటంతో ఏడాది కిందట తల్లిదండ్రులు కుమారుడికి బైక్ కొనిచ్చారు. కొంతకాలానికే దాన్ని దొంగలు అపహరించుకెళ్లారు. అప్పటి నుంచి కొత్తది తీసివ్వాలని ఇంట్లో ఒత్తిడి చేసేవాడు. వారి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బిడ్డకు సర్దిచెప్పి నెట్టుకొస్తున్నారు. ఈ క్రమంలో మనస్తాపానికి గురై పనులకెళ్లడం మానేశాడు. మద్యానికి బానిసయ్యాడు. చెడు స్నేహాలు చేసి జులాయిగా తిరుగుతుండటంతో తల్లిదండ్రులు అందరి ముందు మందలించారు. దీన్ని జీర్ణించుకోలేని మనోజ్ కక్ష పెంచుకున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి తల్లి సుశీలమ్మ ఇంట్లో భోజనం చేస్తుండగా, తండ్రి పక్కనే మంచంపై పడుకుని టీవీ చూస్తున్నారు. అంతలోనే ఇంటికి వెళ్లిన మనోజ్ కోపోద్రిక్తుడై కత్తితో తల్లి తలపై నరికాడు. కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకున్నారు. రక్తపు మడుగులో పడి ఉన్న ఆమెను చికిత్స నిమిత్తం తొలుత గూడూరులోని ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. ఘటనాస్థలాన్ని ఎస్సై సురేష్ బాబు పరిశీలించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడు.

అన్నీ సగం సగం పనులు.. ప్చ్

☛ చిన్నపాటి వర్షానికే నీటి నిల్వ
☛ ఇబ్బందుల్లో వాహన చోదకులు

తిరుపతి(గ్రామీణ), న్యూస్‌టుడే: నగర శివారు ప్రాంతాల్లోని రహదారులే నగర అభివృద్ధిని తెలియజేస్తాయి. ఇతర రాష్ట్రాలు, సుదూర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే యాత్రికులు, ప్రజలు ఈ రోడ్లను చూడగానే ముందుగా ఒక అంచనాకు వచ్చేస్తారు. కానీ నగరానికి దక్షిణ ముఖంగా ఉన్న ప్రధాన రహదారి అయిన రాయలచెరువు రోడ్డు పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోకపోవడంతో వాహన చోదకులకు తలనొప్పిగా మారింది. చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డుపై నీళ్లు నిలవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఈ రోడ్డును మరమ్మతు చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇప్పుడా పరిస్థితి లేదు..

నగరంలోకి గ్రామీణ మండలం వేదాంతపురం కూడలి(నాయుడుపేట, పూతలపట్టు


ఆర్సీ రోడ్డులో మోస్తరు వర్షానికే నిలిచిన నీరు

జాతీయ రహదారి) నుంచి స్థానికులు, యాత్రికులు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆర్సీ రోడ్డు మీదుగా తిరుపతికి వస్తుంటారు. తిరుపతి గ్రామీణ, రామచంద్రాపురం మండలాలతో పాటు, చెన్నై, బెంగళూరు నుంచి వేల సంఖ్యలో నిత్యం వాహన చోదకులు తిరుపతికి చేరుకుంటారు. అవిలాల చెరువుకు పక్కనే ఈ రోడ్డు ఉండడంతో గతంలో భారీ వర్షాలు వస్తే చెరువులోని నీళ్లన్నీ రాయలచెరువు రోడ్డులో పడమర వైపు ఉన్న కాలువ ద్వారా తూముల నుంచి పొలాల్లోకి వెళ్లేవి. అయితే నగరం విస్తరించడంతో ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. రోడ్డుకు పడమర వైపు ఉన్న కాల్వ పూడిపోయింది.

సమస్యపై గతంలో 'ఈనాడు'లో పలు మార్లు కథనాలు వెలువడడంతో స్పందించిన అప్పటి డీఈఈ రాజానాయక్ రూ.50లక్షలతో అంచనాలు రూపొందించారు. అనుమతులు రావడంతో సుమారు వెయ్యి అడుగుల పొడవుతో పడమర వైపు రెండు అడుగుల ఎత్తుతో సిమెంట్ రోడ్డును నిర్మించారు. తూర్పు వైపు రోడ్డు నిర్మాణానికి నిధులు చాలక నిర్మించలేదు.

అంచనాలు పంపాం.. అవిలాల చెరువు వద్ద ఆర్సీ రోడ్డులో నీళ్లు నిలుస్తున్న సమస్య నా దృష్టికి రాలేదు. మరమ్మతుల కోసం ఉన్నతాధికారులకు అంచనాలు పంపిస్తాం.

- శైలజ, ర.భ.శాఖ డీఈఈ

కోలాహలంగా రథోత్సవం

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: తుమ్మలగుంటలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవం కోలాహలంగా సాగింది. ఉదయం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామిని రథంలో కొలువుదీర్చి గ్రామంలో ఊరేగించారు. రాత్రి స్వామివారు అశ్వవాహనంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. వాహనం ముందు కోలాటాలు, చెక్కభజనలు, పిల్లనగ్రోవి నృత్యాలు, డప్పుల వాయిద్యాలకు కళాకారులు లయబద్ధంగా నృత్యం చేశారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. ఆలయ ధర్మకర్త, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.